# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 38, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం - 27 - ఏప్రిల్ - 2025


## లక్షలాది మంది ప్రజల సమక్షంలో పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు...




హాజరైన ట్రంప్, మాక్రాన్

ఇటీవల పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

వాటికన్ లో అంత్యక్రియలు

భారీగా తరలివచ్చిన ప్రపంచ ప్రముఖులు

## మోడీ ఉండగా భారత్ను ఏమీ చేయలేరు!




జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన దాడిని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ ఖండించారు.

'జాతీయ విద్యా విధానం ఒక గేమ్ ఛేంజర్ పాలసీ' అని ఆయన అన్నారు

'మన భాషలు మనకు గర్వకారణం

'ప్రపంచంలో శాంతిని ప్రేమించే దేశాల్లో భారతదేశం మొదటిది,'

## పహల్గామ్ దుర్ఘటనపై పాక్ ప్రధాని ఏమన్నారంటే..?




ఉగ్రదాడి విషాదకరమన్న షెహబాజ్ షరీఫ్

దాడి తర్వాత పాకిస్థాన్ పై నిందారోపణలు చేస్తున్నారని వ్యాఖ్య

తటస్థ, పారదర్శక విచారణకు సిద్ధమని ప్రకటన

చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలన్న పాక్ ప్రధాని

న్యూఢిల్లీ,: పహల్గామ్ లో ఉగ్రదాడిపై పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్

# అప్పటిలా కాదు...

## ఇప్పుడు ప్రతి గ్రామంలో మనం ఉన్నాం

- వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో జగన్ వ్యాఖ్యలు
- గతంలో తనను 16 నెలలు జైల్లో ఉంచారని వెల్లడి
- ప్రజలే అండగా నిలిచారని స్పష్టీకరణ
- ఇప్పుడు కూడా ప్రజలే తీవ్రంగా స్పందిస్తారని ఆశాభావం




అమరావతి,: తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు నమోదు చేసినా, ఇబ్బందులకు గురి చేసినా తాను కానీ, పార్టీ శ్రేణులు కానీ భయపడే ప్రసక్తి లేదని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన

## మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతాం: చంద్రబాబు




మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎన్డీయే ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

'మత్స్యకారుల సేవలో' పేరుతో మత్స్యకారులకు ఆర్థిక సాయం పథకానికి చంద్రబాబు శ్రీకారం

" హైదరాబాద్ వెళ్లినా.. ఢిల్లీ వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉంటుంది

## ఏపీ లిక్కర్ స్కామ్ లోకల్ కాదు... ఇంటర్నేషనల్





ఏపీ లిక్కర్ స్కామ్ రూ. 3200 కోట్లు కాదు.. రూ.10 వేల కోట్లకు పైనే అన్న ఎమ్మెల్యే

అధికారిక సేల్ తగ్గించి అక్రమంగా అమ్మేసి వేల కోట్లు దోచేశారని ఆరోపణ

అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అమరావతి,: వైసీపీ పాలనలో ఇంటర్నేషనల్ స్థాయిలో లిక్కర్ స్కామ్ జరిగిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. రూ. 1.30 లక్షల కోట్ల

## పేరుకు భారత్ సమ్మిట్.. ఒక్క భరతుడు రాలేదు రేవంత్ రెడ్డి భారత్ సమ్మిట్‌పై కేఏ పాల్ తీవ్ర విమర్శలు




- రూ.100 కోట్లతో సమ్మిట్, అయినా ప్రముఖులెవరూ హాజరుకాలేదని విమర్శలు
- ఇది కాంగ్రెస్ సమ్మిట్ అని, రాష్ట్రానికి, దేశానికి నష్టమని వ్యాఖ్య
- తన శాంతి సదస్సు ప్రతిపాదనను రేవంత్ కాపీ చేశారని పాల్ ఆరోపణ
- శాంతి, పెట్టుబడులకు తానే పరిష్కారమని పాల్ వ్యాఖ్య

# అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే మా లక్ష్యం: రేవంత్ రెడ్డి

- " రైతు భరోసా కింద ఎకరాకు రూ. 12 వేలు ఇస్తున్నాం
- యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం
- వరికి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తున్నాం
- ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసు" రేవంత్ రెడ్డి
- సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.




హైదరాబాద్: సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ. 20 వేల కోట్ల రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్.. 38 మంది మావోయిస్టులు మృతి!




- ఐదో రోజు కూంబింగ్‌లో భాగంగా మావోయిస్టులకు భారీ షాక్
- భద్రతా బలగాల ఆపరేషన్‌లో ఛత్తీస్‌గఢ్‌వైపు భారీ ఎన్‌కౌంటర్
- గత రాత్రి 10 గంటల వరకు భారీ కాల్పులు, బాంబు పేలుళ్ల శబ్దాలు
- తక్షణమే ఆ ఆపరేషన్ ఆపి శాంతి చర్చలకు ముందుకు రావాలని మావోయిస్టులు విజ్ఞప్తి చేశారు

## పాకిస్థాన్‌కు చుక్క నీరు కూడా వెళ్లదు.. సింధు జలాల ఒప్పందంపై కేంద్రం కఠిన నిర్ణయం

- సింధు జలాల ఒప్పందం సస్పెండ్ చేసిన భారత్
- పాక్‌కు నీటి ప్రవాహం నిలిపివేతపై అమిత్ షా, జలశక్తి మంత్రి భేటీ
- స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక చర్యలపై సమావేశంలో చర్చ
- "పాక్‌కు చుక్క నీరు వెళ్లదు" అని మంత్రి సి.ఆర్. పాటిల్ స్పష్టీకరణ
- పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం, చర్చలకు విముఖతే కారణాలని భారత్ వెల్లడి




న్యూఢిల్లీ,: సింధు నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన నేపథ్యంలో పాకిస్థాన్‌కు చుక్క నీరు కూడా వెళ్లకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వం గట్టి నిర్ణయం తీసుకుంది. ఈ విషయంపై చర్చించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నివాసంలో శుక్రవారం కీలక సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సుమారు 45 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో పాకిస్థాన్‌కు నీటి ప్రవాహాన్ని పూర్తిగా నిలిపివేసే మార్గాలపై ప్రధానంగా చర్చించినట్లు

# ఆ విషయాల్లో మేం వారితో పోటీ పడలేకపోతున్నాం

- భారత్ సమ్మిట్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు
- ప్రతిపక్షాన్ని అణచివేసే దూకుడు రాజకీయాలు నడుస్తున్నాయని ఆరోపణ
- కొన్నేళ్ల క్రితం కాంగ్రెస్ పూర్తిగా ఒంటరిగా, చిక్కుకుపోయినట్లు భావించామని వెల్లడి
- భారత్ జోడో యాత్ర ద్వారా పాఠాలు నేర్చుకున్నానన్న రాహుల్ గాంధీ
- హైదరాబాద్‌లో భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న రాహుల్ గాంధీ...

హైదరాబాద్‌లో రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు




హైదరాబాద్, : రాజకీయాల్లో తమ ప్రత్యర్థులు కోపం, ద్వేషంపై గుత్తాధిపత్యం కలిగి ఉన్నారని, ఆ విషయాల్లోవారితోతమ పార్టీ పోటీ పడలేకపోతోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహిస్తున్న

శుభోదయం
ఆదివారం - 27 - ఏప్రిల్ - 2025

## లక్షలాది మంది ప్రజల సమక్షంలో
# పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు...

నేషనల్ డెస్క్: వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు అత్యంత భక్తిశ్రద్ధలతో, లక్షలాది మంది ప్రజల సమక్షంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఐక్యరాజ్యసమితి చీఫ్, యూరోపియన్ యూనియన్ నేతలు, బ్రిటన్ యువరాజు విలియం, స్పెయిన్ రాజకుటుంబ సభ్యులు సహా పలువురు ప్రపంచ నేతలు, ప్రముఖులు హాజరయ్యారు. దాదాపు 2 లక్షల మంది ప్రజలు తమ ప్రియతమ పోప్‌కు తుది వీడ్కోలు పలికేందుకు తరలివచ్చారు. పోప్ ఫ్రాన్సిస్‌ను 'ప్రజల పోప్' గా కార్డినల్ గియోవన్నీ బటిస్టా రే అభివర్ణించారు. సామాన్యులతో సైతం మమేకమయ్యే అద్భుతమైన శైలి ఆయన సొంతమని కొనియాడారు. తన 12 ఏళ్ల పదవీకాలంలో చర్చిలో సంస్కరణలకు, పేదల సేవకు పోప్ ఫ్రాన్సిస్ అధిక ప్రాధాన్యతనిచ్చారు. ఆయన కోరిక మేరకే అంత్యక్రియల కార్యక్రమాలను నిరాడంబరంగా నిర్వహించారు. వాటికన్ సంప్రదాయాలకు భిన్నంగా, రోమ్‌లోని సెయింట్ మేరీ మేజర్ బాసిలికాలో ఆయన భౌతికకాయాన్ని ఖననం చేయనున్నారు. భారత్ తరపున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలోని ప్రతినిధి బృందం పోప్ అంత్యక్రియలకు హాజరైంది. కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్ మాట్లాడుతూ.. పోప్ ఫ్రాన్సిస్ అన్ని మతాలు, జాతులను గౌరవించిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా పోప్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ, సమాజానికి ఆయన చేసిన సేవలను ప్రపంచం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ట్వీట్ చేశారు. గతంలో వలసలు, వాతావరణ మార్పులు వంటి అంశాలపై ట్రంప్ విధానాలతో పోప్ ఫ్రాన్సిస్ విభేదించినప్పటికీ, ఆయనపై గౌరవంతోనే అంత్యక్రియలకు హాజరైనట్లు ట్రంప్ విలేకరులకు తెలిపారు. కాగా, పోప్ అంత్యక్రియలకు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ రోమ్‌లో సమావేశమయ్యారు. ఇరువురు నేతలు కొద్దిసేపు ప్రైవేట్‌గా భేటీ అయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో వైట్‌హౌస్‌లోని ఓవల్ కార్యాలయంలో జరిగిన సమావేశం తర్వాత వీరిద్దరూ ముఖాముఖిగా భేటీ కావడం ఇదే తొలిసారి.

## మోడీ ఉండగా భారత్ను ఏమీ చేయలేరు!

న్యూఢిల్లీ,: ఉగ్రవాదంతో ప్రపంచానికి ముప్పు పొంచి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తమిళనాడులోని ఉదగమండలంలోని రాజ్భవన్లో తమిళ రాష్ట్ర, కేంద్ర, ప్రైవేట్ విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్ల సమావేశంలో పాల్గొన్న ఆయన, పహల్గాం ఉగ్రదాడి బాధితుల కోసం 2 నిమిషాలు మౌనం పాటించారు. 'నేను పాజిటివిటీని నమ్ముతాను. మనమంతా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలి. పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసి అమాయకుల ప్రాణాలు బలిగొన్నాయి. దీనిపై దేశంతోపాటు నేను కూడా తీవ్రమైన దుఃఖంతో, ఆగ్రహంతో ఉన్నాను,' అని ఆయన అన్నారు. ఈ ఘటనా ద్వారా ఉగ్రవాదం ప్రపంచానికి ముప్పుగా మారిందని ఆయన చెప్పారు. 'ప్రపంచంలో శాంతిని ప్రేమించే దేశాల్లో భారతదేశం మొదటిది,' అని జోస్యం చెప్పారు. 'మూడోసారి ప్రధానిగా ఉన్న మోదీ తన దార్శనిక నాయకత్వంతో అంతర్గతంగా, బాహ్యంగా ఎలాంటి పరిస్థితి ఎదురైనా, దేశాభివృద్ధికి ఆటంకం కలగకుండా చూసుకుంటారనే హామీ ఉంది.'

ఉగ్రవాదంపై ఉపరాష్ట్రపతి జోక్యం: శాంతిని ప్రోత్సహించేందుకు భారతదేశం ముందుకు సాగాలి

ప్రజలు వ్యక్తిగత, రాజకీయ, ఇతర ప్రయోజనాలకు అతీతంగా జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖడ్ విజ్ఞప్తి చేశారు. 'జాతీయ విద్యా విధానం ఒక గేమ్ ఛేంజర్ పాలసీ' అని ఆయన అన్నారు. ఈ జాతీయ విద్యా విధానం (ఎన్ఎస్ఈపీ) మన దేశ నాగరికత విలువలకు అనుగుణంగా ఉంది. ఇది భారతీయ భాషలకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే, ఇది బహుళవిభాగాల్లో విద్యను ప్రోత్సహిస్తుంది. విద్య ఉద్యోగ అవకాశాలను మాత్రమే కాక, వ్యక్తి అభ్యున్నతికి కూడా దోహదం చేస్తుందని ఆయన అన్నారు. 'అన్నింటికంటే ముఖ్యంగా, ఈ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ విద్యార్థులు తమ మాతృభాషలో చదువుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఇది మనల్ని వలసపాలన నుంచి బయటకు తీసుకువస్తుంది. ఇది కచ్చితంగా ఒక గేమ్ ఛేంజర్,' అని ఆయన పేర్కొన్నారు. కానీ సమస్య ఏమిటంటే, విద్యాసంస్థల్లో ఉన్న చాలా మందికి ఈ విధానం గురించి పూర్తిగా తెలియదు. 'మన భాషలు మనకు గర్వకారణం. అవి మనకు వారసత్వంగా వచ్చాయి. సంస్కృతం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీ, బంగ్లా మొదలైన భాషలన్నీ సాహిత్యానికి, జ్ఞానానికి బంగారు గనులాంటివి,' అని ఉపరాష్ట్రపతి అన్నారు.

## పహల్గామ్ దుర్ఘటనపై పాక్ ప్రధాని ఏమన్నారంటే..?

**న్యూఢిల్లీ,:** పహల్గామ్ లో ఉగ్రదాడిపై పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ తొలిసారి స్పందించారు. దుర్ఘటన జరిగిన నాలుగు రోజుల తర్వాత తీరిగ్గా స్పందిస్తూ.. భారత్ తమపై నిందారోపణలు చేస్తోందని అన్నారు. పహల్గామ్ ఘటన విషాదకరమని అంటూనే భారత్ నుంచి ఎలాంటి ముప్పు వాటిల్లినా ఎదుర్కొనేందుకు పాక్ సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. ఈమేరకు ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్థాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో షెహబాజ్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను షెహబాజ్ తప్పుపట్టారు. ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని ఆయన అన్నారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామని, పహల్గామ్ దాడిపై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమని ప్రకటించారు. "పహల్గామ్ లో జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం" అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వదలబోమని, ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపైనా షెహబాజ్ స్పందించారు. పాకిస్థాన్ సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోమని, ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నామని చెప్పారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేయడం వంటి చర్యలతో భారత్ యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తోందని ఆరోపించారు. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నట్లు షెహబాజ్ చెప్పారు.

## పేరుకు భారత్ సమ్మిట్.. ఒక్క భరతుడు రాలేదు
## రేవంత్ రెడ్డి భారత్ సమ్మిట్‌పై కేఏ పాల్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్, : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్'పై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'పేరుకు భారత్ సమ్మిట్, కానీ ఒక్క భరతుడు రాలేదు' అంటూ సదస్సు నిర్వహణ తీరుపై ఆయన పలు ఆరోపణలు చేశారు. ఈ సమ్మిట్ కోసం ప్రభుత్వం వంద కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని తెలిసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని పేర్కొన్నారు. దాదాపు 200 దేశాల నుంచి అధ్యక్షులు, ప్రధానమంత్రులను ఈ సదస్సుకు ఆహ్వానించారని, అయితే వారిలో ఒక్కరు కూడా హాజరు కాలేదని ఆయన విమర్శించారు. అంతేకాకుండా, ప్రపంచ ప్రఖ్యాత సెలబ్రిటీలు గానీ, వేల సంఖ్యలో ఉన్న బిలియనీర్లు గానీ ఎవరూ ఈ సదస్సు వైపు కన్నెత్తి చూడలేదని పాల్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి 'భారత్ సమ్మిట్' అని పేరు పెట్టడంపైనా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పేరులో 'భారత్' ఉన్నా, ఒక్క 'భరతుడు' కూడా సదస్సుకు రాలేదని ఎద్దేవా చేశారు. ఇది 'భారత్ సమ్మిట్' కాదని, కేవలం 'కాంగ్రెస్ సమ్మిట్' అని విమర్శించారు. ఇలాంటి సమ్మిట్లతో తెలంగాణ రాష్ట్రాన్ని, దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను 'గ్లోబల్ పీస్ సమ్మిట్' నిర్వహిస్తానని ప్రతిపాదించగా, దానికి రేవంత్ రెడ్డి కూడా అంగీకారం తెలిపారని గుర్తుచేశారు. అందరినీ ఆహ్వానిద్దామని చెప్పిన రేవంత్, ఇప్పుడు ఎవరినీ తీసుకురాలేకపోయారని అన్నారు. తన ఆలోచనను కాపీ కొట్టి, 'పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు' రేవంత్ రెడ్డి వ్యవహరించారని పాల్ మండిపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న సదస్సుకు కొలంబియా దేశానికి చెందిన ఒక మాజీ మంత్రి మాత్రమే వచ్చారని ఆయన తెలిపారు. రాష్ట్రానికి శాంతి కావాలన్నా, పెట్టుబడులు రావాలన్నా 'పాల్ అన్న' రావాలని, తద్వారా పాలన మారాలని వ్యాఖ్యానించారు.

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్..
# 38 మంది మావోయిస్టులు మృతి!



ములుగు: తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టల్లో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతా బలగాలు ఆపరేషన్ కొనసాగుతోంది. ఐదో రోజు కూంబింగ్‌లో భాగంగా మావోయిస్టులకు భారీ షాక్ తగిలింది. భద్రతా బలగాల ఆపరేషన్‌లో ఛత్తీస్‌గఢ్‌వైపు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో 38 మంది మావోయిస్టులు మృతిచెందినట్టు తెలుస్తోంది. వివరాల ప్రకారం.. కర్రెగుట్టల్లో భద్రతా బలగాలు దూసుకెళ్తున్నాయి. ఐదో రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. బలగాలకు దిశానిర్దేశం చేస్తూ గగనతలంలో హెలికాప్టర్లు, డ్రోన్లు చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్రమంలో శనివారం దాడుల్లో భాగంగా 38 మంది మావోయిస్టులు మృతిచెందినట్టు సమాచారం. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. శుక్రవారం తుపాకులు, బాంబుల శబ్దాలు మారుమోగాయి. ఉదయం ఏడు గంటల నుంచే నాలుగు వైమానిక దళ హెలికాప్టర్లు చక్కర్లు కొట్టినట్టు స్థానికులు చెబుతున్నారు. గత రాత్రి 10 గంటల వరకు భారీ కాల్పులు, బాంబు పేలుళ్ల శబ్దాలు వినిపించాయని అన్నారు. దీంతో, సమీప గ్రామాల ప్రజల్లో ఆందోళన చెందుతున్నారు. మరోవైపు.. కూంబింగ్‌లో నిమగ్నమైన జవాన్లు ఎండల బారినపడుతున్నారు. నాలుగు రోజులుగా అడవుల్లోనే మకాం వేయడంతో ఇప్పటికే 15 మంది అస్వస్థతకు గురికాగా, శుక్రవారం మరో ఐదుగురిని హెలికాప్టర్‌లో వెంకటాపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ముగ్గురిని మెరుగైన చికిత్సకు భద్రాచలం తరలించారు. ఆపరేషన్ కర్రెగుట్టల గాలింపుతో అభయారణ్యం పరిసర గ్రామాల్లో జవాన్లు ఆంక్షలను విధించడం చర్చనీయాంశంగా మారింది. సమీప వ్యవసాయ క్షేత్రాలు, నీటి నిల్వ ప్రాంతాలకు వెళ్లినా హెచ్చరిస్తున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. ఇక, తెలంగాణ, చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో కొనసాగుతున్న కర్రెగుట్ట ఆపరేషన్ ను వెంటనే ఆపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మావోయిస్టులు లేఖ రాశారు. తక్షణమే ఆ ఆపరేషన్ ఆపి శాంతి చర్చలకు ముందుకు రావాలని మావోయిస్టులు విజ?్ఞప్తి చేశారు. మావోయిస్టు బస్తర్ ఇంచార్జి రూపేష్ పేరిట ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. తెలంగాణ సరిహద్దుల్లో కొనసాగుతున్న సైనిక ఆపరేషన్ ను వెంటనే ఆపాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. గత కొంతకాలం నుంచి మావోయిస్టుల, కేంద్ర ప్రభుత్వం మధ్య శాంతి చర్చలు జరగాలనే డిమాండ్ వినిపిస్తోంది. దీనికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి మావోయిస్టులో శాంతి చర్చలు జరపాలని ఏఐటీయూసీ కోరుతోంది. దీనిలో భాగంగా ఈనెల రెండో వారంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం, మావోయిస్టులు శాంతి చర్చలు జరుపుకోవాలని భేషరతుగా ఎదురు కాల్పులు విరమించుకోవాలని సూచించారు. అయితే తాజాగా మావోయిస్టులు.. ఈ మేరకు లేఖ రాశారు. తమతో శాంతి చర్చలు జరపడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలన్నారు.

# ఆ విషయాల్లో మేం వారితో పోటీ పడలేకపోతున్నాం

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, తాను నిన్ననే రావాల్సి ఉన్నా, కశ్మీర్‌కు వెళ్లడం వల్ల రాలేకపోయానని, అందుకు క్షమించాలని కోరారు. దేశంలో ప్రస్తుతం ప్రతిపక్షాన్ని మాట్లాడనివ్వకుండా, అణచివేసే దూకుడు రాజకీయాలు కొనసాగుతున్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కొన్నేళ్ల క్రితం తమ పార్టీ పూర్తిగా ఒంటరిగా, రాజకీయంగా చిక్కుకుపోయినట్లు భావించామని ఆయన వెల్లడించారు. తమకు అందుబాటులో ఉన్న మార్గాలన్నీ మూసుకుపోయాయని, మీడియా సహా ఏదీ తమకు అనుకూలంగా లేదని అన్నారు. ఈ ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలోనే తమ పార్టీ చరిత్రను గుర్తుచేసుకుని, కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర (భారత్ జోడో యాత్ర) చేయాలని నిర్ణయించుకున్నట్లు రాహుల్ గాంధీ వివరించారు. తాను కశ్మీర్‌లో యాత్రను ముగించినట్లు గుర్తుచేశారు. ఈ పాదయాత్ర ద్వారా తాను ముఖ్యంగా రెండు విషయాలు నేర్చుకున్నానని ఆయన వెల్లడించారు. "ప్రపంచవ్యాప్తంగా మా ప్రత్యర్థులు కోపం, భయం, ద్వేషంపై గుత్తాధిపత్యం కలిగి ఉన్నారు. ఆ విషయంలో వారితో పోటీ పడటం మా వల్ల కాదు. కోపం, భయం, ద్వేషం విషయంలో వారు ప్రతిసారీ మమ్మల్ని అధిగమిస్తారు, ఓడిస్తారు" అని రాహుల్ గాంధీ అన్నారు. ఈ నేపథ్యంలో తాము ఎక్కడ, ఎలా పని చేయాలనే అంశాలపై దృష్టి సారించినట్లు చెప్పారు. తమను తాము నిర్మించుకునే అవకాశం ఎక్కడ ఉందో ఆలోచించామని అన్నారు.

### అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యమన్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, :** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో జరుగుతోన్న భారత్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనకు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో రాహుల్ గాంధీ హెచ్‌ఐసీసీకి బయలుదేరారు.

### అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యం

సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో పథకాలను తీసుకువచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ చేశామని తెలిపారు. ఇప్పటివరకు రూ. 20 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పారు. రైతు భరోసా కింద రూ. 12 వేలు ఇస్తున్నామని, వరికి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చామని అన్నారు. ప్రజలకు ఏ సమయంలో ఏం కావాలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బాగా తెలుసని అన్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ లోకల్ కాదు... ఇంటర్నేషనల్

మొదటి పేజి తరువాయి



అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. రూ.1.30 లక్షల కోట్ల విలువైన నగదు లావాదేవీలు జరగడం దేశంలో ఎక్కడైనా చూశామా అని ఆయన ప్రశ్నించారు. అక్రమంగా దోచేయడం కోసమే మద్యం వ్యాపారంలో డిజిటల్ పేమెంట్లను జగన్ సర్కార్ అనుమతించలేదని ఆరోపించారు. ఓ వైపు ప్రధానమంత్రి మోదీ డిజిటల్ ఇండియా అంటుంటే జగన్ రెడ్డి మాత్రం క్యాష్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని విమర్శించారు. ప్రస్తుతం ఈ కుంభకోణంపై విచారణ సాగిస్తున్న సిట్ మరింత లోతుగా వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ రూ. 3200 కోట్లకు పరిమితం కాలేదని, రూ.10 వేల కోట్లకు పైనే అని అన్నారు. వేల కోట్ల అక్రమాలు, మనీ లాండరింగ్ జరిగితే ఈడీ, సీబీఐ ఎందుకు రంగంలో దిగడం లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశ్నించారు. రూ.1.30 లక్షల కోట్ల క్యాష్ ట్రాన్సాక్షన్ జరుగుతుంటే గత ఐదేళ్లు ఈడీ, సీబీఐ ఈ కుంభకోణంపై ఎందుకు దృష్టి సారించలేదన్నారు. 1989లో రూ.60 కోట్ల విలువైన బోఫోర్స్ కుంభకోణం రాజీవ్ గాంధీ కొంపముంచిందని, 2014లో 2జీ స్కాం మన్మోహన్ సింగ్‌ను దెబ్బకొట్టిందని గుర్తు చేశారు. ఈ రెండు స్కాములు కాంగ్రెస్ పార్టీకి జాతీయ హోదా కోల్పోయే పరిస్థితి తెచ్చాయన్నారు. ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ ఆషామాషీ కేసు కాదని తెలిపారు. కరోనా సమయంలో 2020 మార్చి 23న లాక్ డౌన్ విధించారు... మే 4న మద్యం దుకాణాలను రీ ఓపెనింగ్ చేశారు... ఆ 42 రోజులు మాత్రమే మద్యం విక్రయాలు ఆగాయని, కానీ లక్షల క్రేట్ల మద్యం విక్రయాలు తగ్గిపోయినట్లు లెక్క చూపించారని ఎమ్మెల్యే మండిపడ్డారు. జగన్ రెడ్డి పర్యవేక్షణలో నడిచిన కసిరెడ్డి అండ్ టీం ఎక్సైజ్ డిపార్టుమెంటులోని మద్యం డిపోలకు వెళ్లకుండా, స్కానింగ్ కాకుండా డిస్టిలరీల నుంచి నేరుగా దుకాణాలకు స్టాక్ తరలించి అక్రమంగా అమ్మేసుకున్నారని ఆరోపించారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుటుంబానికి చెందిన మెక్ డోవెల్ డిస్టిలరీ మూసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. అడిగినంత కమీషన్లు ఇవ్వలేదని నేషనల్, ఇంటర్నేషనల్ బ్రాండ్ల డిస్టిలరీలను అడ్డంగా మూసేశారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుంచి 3 బాటిల్స్ తీసుకునే వెసులుబాటును కూడా తొక్కేశారని, తామిచ్చిన మద్యమే తాగాలని నియంతలా వ్యవహరించారని... జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కు డబ్బుపై ఉన్న వ్యామోహంతోనే ఇది జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. ఐఎస్ఐ గుర్తింపు పొందిన చెన్నైలోని ప్రముఖ ఎస్.జీ.ఎస్ లేబరేటరీ జగన్ ప్రభుత్వం విక్రయించిన సొంత మద్యం బ్రాండ్లపై సంచలన విషయాలను బయటపెట్టిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. వైసీపీ ప్రత్యేకంగా ప్రోత్సహించిన ఆంధ్రా గోల్డ్, 9సీ హార్సెస్, సిల్వర్ స్ట్రైప్ విస్కీలలో ప్రమాదకరమైన పైరోగలాల్, ఐసోపులరిక్ యాసిడ్, డైఇథనాల్ టాలెట్ ఉన్నాయని తేల్చిందన్నారు. ఇవి తాగితే శరీరంలోని అవయవాలు దెబ్బతిని ప్రాణాలు కోల్పోతారని స్పష్టంగా నివేదికలు ఉన్నాయని తెలిపారు. ఏపీలో కల్తీ మద్యం తాగి ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షల మంది మంచాన పడ్డారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లతో సీఎంగా ఎన్నికైన వ్యక్తి వారి జేబుల్లోని డబ్బును లాక్కోవడమే గాక వారి ప్రాణాలను తీసేయడం దుర్మార్గమన్నారు. కసిరెడ్డి అండ్ బ్యాచ్ మద్యం వ్యాపారాన్ని తమ చేతుల్లోకి తీసుకుందని, డిస్టలరీలను తమ గుప్పెట్లో పెట్టుకుని నాసిరకమైన మద్యం తయారు చేయించిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆరోపించారు. బ్రాండ్ ను బట్టి క్రేట్(48 బాటిల్స్) కు రూ.150 నుంచి రూ.600 చొప్పున కమీషన్ వసూలు చేశారని, అనఫిషియల్ సేల్ తో ఒక్కో క్రేట్ కు రూ.10 వేల వరకు ఆర్జించారని తెలిపారు. నడిబజారులో జరిగిన ఈ స్కామ్ ప్రత్యక్షంగా కనిపిస్తోంది.. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈడీ, సీబీఐలను రంగంలోకి దించాలని ఆయన కోరారు. రూ.1000 లంచం తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగిని ఏసీబీ అరెస్ట్ చేసి జైలుకు పంపుతుందని, వేల కోట్లు దోచేసి ప్రజల ప్రాణాలు తీసేసిన వారికి ఏ శిక్ష వేయాలని ప్రశ్నించారు. క్యాష్ ట్రాన్సాక్షన్ కరెక్ట్ అని, ఈ మందు తాగినందున ఎవరూ చనిపోలేదు అని వైసీపీలోని పెద్ద నాయకులు, జగన్ రెడ్డి రైట్లు, లెఫ్టులు ఎవరైనా చెప్పగలరా అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి సవాల్ చేశారు. మధ్యలో లక్షల క్రేట్ల మద్యం సేల్ ఎందుకు తగ్గిపోయిందో సమాధానం చెబుతారా అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం అమలు చేస్తానని చెప్పి కల్తీ మద్యం పోసి ప్రాణాలు తీయడం క్షమించరాని నేరం అన్నారు.

# పాకిస్థాన్‌కు చుక్క నీరు కూడా వెళ్లదు..
# సింధు జలాల ఒప్పందంపై కేంద్రం కఠిన నిర్ణయం

మొదటి పేజి తరువాయి



సుమారు 45 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో పాకిస్థాన్‌కు నీటి ప్రవాహాన్ని పూర్తిగా నిలిపివేసే మార్గాలపై ప్రధానంగా చర్చించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. పాకిస్థాన్‌కు ఒక్క చుక్క నీరు కూడా పోకుండా అన్ని చర్యలు తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. సమావేశం అనంతరం జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ మాట్లాడుతూ, "మోదీ ప్రభుత్వం తీసుకున్న సింధు జలాల ఒప్పందం రద్దు నిర్ణయం చారిత్రాత్మకమైనది, పూర్తిగా దేశ ప్రయోజనాలకు అనుగుణమైనది. సింధు నది నుంచి చుక్క నీరు కూడా పాకిస్థాన్‌కు వెళ్లకుండా చూస్తాం" అని స్పష్టం చేశారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ లో యాత్రికులపై జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో, భారత్ బుధవారం 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనికి కొనసాగింపుగా, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ గురువారం పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తాజాకు అధికారికంగా లేఖ రాశారు. ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు ఆ లేఖలో స్పష్టం చేశారు. గతంలో 1960 నాటి సింధు జలాల ఒప్పందంలోని ఆర్టికల్ 12(3) ప్రకారం, మారుతున్న పరిస్థితుల (భారీగా పెరిగిన జనాభా, స్వచ్ఛ ఇంధన ఆవశ్యకత, నీటి పంపకాలకు ఆధారమైన ప్రాథమిక అంచనాలలో మార్పులు) దృష్ట్యా ఒప్పందంపై పునఃసమీక్ష జరపాలని కోరుతూ భారత్ పలుమార్లు నోటీసులు ఇచ్చిందని లేఖలో గుర్తుచేశారు. పాకిస్థాన్ పదేపదే ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని భారత్ ఆరోపించింది. ముఖ్యంగా, జమ్మూకశ్మీర్‌లో పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదాన్ని నిరంతరం ప్రోత్సహిస్తోందని, దీనివల్ల ఏర్పడిన భద్రతాపరమైన అనిశ్చితి కారణంగా ఒప్పందం ప్రకారం తమ హక్కులను పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నామని భారత్ పేర్కొంది. చర్చల కోసం భారత్ చేసిన విజ్ఞప్తులకు పాకిస్థాన్ స్పందించకపోవడం కూడా ఒప్పంద ఉల్లంఘనే అని స్పష్టం చేసింది. లోతైన పరిశీలన తర్వాతే ఒప్పందాన్ని రద్దు చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖర్జీ తన లేఖలో వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రణాళికల్లో భాగంగా, సింధు, జీలం, చీనాబ్ నదులపై ఉన్న డ్యామ్‌లలో పూడిక తీసి, రిజర్వాయర్ల సామర్థ్యాన్ని పెంచడం ద్వారా పాకిస్థాన్‌కు వెళ్లే నీటిని తగ్గించాలని కేంద్రం యోచిస్తోంది. జీలం ఉపనదిపై నిర్మిస్తున్న కిషన్‌గంగ, చీనాబ్ ఉపనదిపై నిర్మాణంలో ఉన్న రాట్లే జలవిద్యుత్ ప్రాజెక్టులపై పాకిస్థాన్ అభ్యంతరాలను ఇకపై భారత్ పట్టించుకోకపోవచ్చు. దీర్ఘకాలిక ప్రణాళికల్లో భాగంగా ఈ నదులపై కొత్త డ్యామ్‌లు, మౌలిక సదుపాయాల నిర్మాణం కూడా పరిశీలనలో ఉంది. ఈ నిర్ణయంపై ప్రపంచ బ్యాంకు లేదా ఇతర అంతర్జాతీయ సంస్థల నుంచి ఒత్తిడి వస్తే ఎదుర్కొనేందుకు న్యాయపరమైన వ్యూహాన్ని కూడా సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. భారత్ ఈ చర్య ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందో ఇతర దేశాలకు వివరించేందుకు దౌత్యపరమైన ప్రయత్నాలు కూడా కొనసాగుతాయని వారు పేర్కొన్నారు. మరోవైపు, ఒప్పందం రద్దుపై పాకిస్థాన్ తీవ్రంగా స్పందించింది. "సింధు జలాల ఒప్పందం ప్రకారం పాకిస్థాన్‌కు చెందిన నీటి ప్రవాహాన్ని ఆపడానికి లేదా మళ్లించడానికి చేసే ఏ ప్రయత్నమైనా యుద్ధ చర్యగా పరిగణిస్తాం, పూర్తిస్థాయి జాతీయ శక్తితో ప్రతిస్పందిస్తాం" అని పాకిస్థాన్ ప్రభుత్వం గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్ మధ్య సింధు జలాల ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం, తూర్పు నదులైన రావి, బియాస్, సట్లెజ్‌లపై భారత్‌కు పూర్తి హక్కులు లభించగా, పశ్చిమ నదులైన సింధు, జీలం, చీనాబ్ జలాలను వాడుకునే హక్కు పాకిస్థాన్‌కు దక్కింది.

## మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతాం: చంద్రబాబు



ఎచ్చెర్ల: మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎన్డీయే ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వారి జీవనప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. 'మత్స్యకారుల సేవలో' పేరుతో మత్స్యకారులకు ఆర్థిక సాయం పథకానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు వేట విరామ సమయానికి సంబంధించి భృతి కింద ఒక్కో కుటుంబానికి ఇచ్చే మొత్తాన్ని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. మొత్తం రూ.259 కోట్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. " హైదరాబాద్ వెళ్లినా.. ఢిల్లీ వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉంటుంది. ఆర్మీలో ఎక్కువ పని చేసేవారు ఇక్కడి వారే. 26 జిల్లాల్లో తక్కువ తలసరి ఆదాయం శ్రీకాకుళం జిల్లాదే. ఈ జిల్లాలో తెలివితేటలు, నాయకత్వానికి కొదవలేదు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశాను. నేనూ బటన్ నొక్కవచ్చు.. కానీ, మీ కష్టాలు తెలుసుకునేందుకే వచ్చా. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలి. ప్రజల ఆదాయం పెంచాలి. ప్రజల జీవనప్రమాణాలను మెరుగుపరచాలి. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతాం. గత ప్రభుత్వ హయాంలో రూ.10లక్షల కోట్లు అప్పులు చేశారు. వాటితో ఏం చేశారో లెక్కలు కూడా లేవు. గతంలో ఎర్రన్నాయుడు ఉద్దానం ప్రాంతానికి నీళ్లు సాధించారు. ఎంపీ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఇప్పుడు భోగాపురం విమానాశ్రయం పూర్తికాబోతోంది. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో 29శాతం ఏపీ నుంచే ఉంటుంది. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. మత్స్యకారుల పిల్లల్ని బాగా చదివించే బాధ్యత తీసుకుంటాం. ఇప్పటికే 6 రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశాం. ఎచ్చర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం. స్థానిక ఉద్యోగాలు ఈ ప్రాంత వాసులకే వచ్చేలా చర్యలు తీసుకుంటాం" అని చంద్రబాబు అన్నారు.

జిల్లా రూపురేఖలు మారుద్దాం: రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం జిల్లా నుంచి వలసలను కట్టడి చేసేందుకు కష్టపడి పని చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. జిల్లా రూపురేఖలు మార్చేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జిల్లాలోని మూలపేటలో కొత్తగా పోర్టును పూర్తి చేయబోతున్నట్లు తెలిపారు. తీరప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే మా లక్ష్యం: రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. " రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసు" రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం– వైవిధ్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి.

## అప్పటిలా కాదు... ఇప్పుడు ప్రతి గ్రామంలో మనం ఉన్నాం

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో కాంగ్రెస్ హయాంలో తనను అన్యాయంగా 16 నెలల పాటు జైలులో ఉంచారని, పార్టీని నడపలేని పరిస్థితులు కల్పించినా ప్రజలు తనను, పార్టీని ఆదరించారని ఆయన గుర్తు చేసుకున్నారు. పీఏసీ సమావేశంలో జగన్ మాట్లాడుతూ, "నాడు నన్ను 16 నెలలు జైలులో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితి లేకుండా చేశారు. అయినా ప్రజలు ఆశీర్వదించారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో మన పార్టీ ఉంది. వాళ్లు ఎన్ని కేసులు పెడితే ప్రజలు అంత తీవ్రంగా స్పందిస్తారు. నన్ను మరోసారి జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు" అని అన్నారు. గతంలో అక్రమాస్తుల కేసులో తనను అన్యాయంగా ఇరికించి జైలుకు పంపినా, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి అఖండ విజయాన్ని అందించారని జగన్ గుర్తుచేశారు. అదే విధంగా, ఇప్పుడు కూడా ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని కేసులు బనాయించినా ప్రజల మద్దతు తమకే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఎదురైనా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని జగన్ ఈ సమావేశం ద్వారా సంకేతాలు పంపారు. ప్రభుత్వ చర్యల వల్ల ప్రజల్లో వ్యతిరేకత పెరిగి, అది అంతిమంగా తమ పార్టీకే లాభిస్తుందని అభిప్రాయపడ్డారు.

# గన్నవరాన్ని సుందరవనం గా తీర్చిదిద్దేందుకు కృషి : ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్) : పల్లెనిద్ర కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే గన్నవరాన్ని అందమైన సుందరవనం గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. శుక్రవారం రాత్రి గన్నవరంలో గ్రామ సభ నిర్వహించిన అనంతరం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. పాత గన్నవరంలోని శ్రీ తిరుపతమ్మ ఆలయ కళ్యాణ మండపంలో శుక్రవారం రాత్రి పొద్దుపోయే వరకు వివిధ శాఖల అధికారులు, గన్నవరం ప్రజలు వివిధ పార్టీల నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సామాజిక, వ్యక్తిగత సమస్యలను పెద్ద ఎత్తున ఆయన దృష్టికి స్థానికులు తీసుకురాగా సానుకూలంగా స్పందించిన యార్లగడ్డ నిర్దిష్ట గడువులోగా ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలిక సమస్యలకు నాయకులతో చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించారు. అనంతరం పార్టీ పటిష్టతపై నాయకులతో సమాలోచనలు జరిపారు. అర్ధరాత్రి రెండు గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కు వచ్చారు. అనంతరం నిద్రకు ఉపక్రమించిన వెంకట్రావు ఉదయం ఆరు గంటలకే నిద్ర లేచి తిరుపతమ్మ



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు జాస్తి శ్రీధర్ అమ్మవారి శేష వస్త్రాన్ని, చిత్రపటాన్ని యార్లగడ్డకు బహుకరించారు. అల్పాహారం ముగించుకొన్న అనంతరం పెద్దసంఖ్యలో వచ్చిన స్థానికులు పలు సమస్యలను ఆయన వద్ద లేవనెత్తగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి న అయన అక్కడి నుండి పాటిదిబ్బల వద్దకు చేరుకొని జాతీయ రహదారి పై ఉన్న డ్రైనేజీలో పూడికతీత పనులను జెసిబి తో ప్రారంభించారు. గ్రామంలోని బీసీ కమ్యూనిటీ హాల్ శిథిలావస్థకు చేరిందని మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ తులిమిలి ఝాన్సీ ఎమ్మెల్యేని కోరగా కమ్యూనిటీ హాలును పరిశీలించిన యార్లగడ్డ కమ్యూనిటీ హాల్ కొత్తగా నిర్మించడానికి ఇక్కడకు సమీపంలోని కేసరపల్లి గ్రామ పరిధిలో గల రియల్ వెంచర్లలో కామన్ సైట్ ని కేటాయించాలని, కమిటీ హాల్ నిర్మాణానికి గన్నవరం పంచాయతీ నుంచి రూ.15 లక్షలు, మండల పరిషత్ నుంచి రూ. 20 లక్షలు, కేసరపల్లి పంచాయతీ నుంచి రూ. 10 లక్షలు చొప్పున నిధులు కేటాయించాలని, ఇంకా అవసరమైన నిధులు తాను మంజూరు చేయిస్తానని తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శిధిలావస్థకు చేరిన బీసీ కమ్యూనిటీ హాలు తొలగించి ఈ ప్రదేశంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేద్దామని ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం గన్నవరం సామాజిక వైద్యశాలకు చేరుకున్న ఆయన వైద్యశాల ప్రహరీ గోడ నిర్మాణం పనులను పరిశీలించారు. హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ సి ఎస్ ఆర్ నిధుల నుంచి అందించిన ఏసీలు, ఫ్రిడ్జ్ లు, రోగుల బెడ్లు, కంప్యూటర్ మానిటర్లను వెంకట్రావు చేతుల మీదుగా వైద్యశాల సూపరింటిండెంట్ కి అందజేశారు. అనంతరం గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఆగిరిపల్లి రోడ్ లో మాంసం కోట్ల వరకు పాదయాత్ర చేసిన ఆయన రెండు రోజుల క్రితం చేపట్టిన రహదారి ఆక్రమణ తొలగింపు పనులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి ఆక్రమణ తొలగించడంతో రోడ్డు విశాలవంతంగా మారిందన్నారు. ఈ రహదారిలో వంకరటింకరగా ఉన్న డివైడర్ ను తొలగించి రహదారిని పునర్ నిర్మించిన అనంతరం డివైడర్ను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఈ రహదారిలో వివిధ ప్రాంతాల్లో ఉన్న మహనీయుల విగ్రహాలన్నిటినీ డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసి ఎవరికి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. విమానాశ్రయం పక్కనే ఉన్న గన్నవరం గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సలహాలు సూచనలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. గన్నవరం సామాజిక వైద్యశాలలో రోగులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వైద్య పరీక్షలు అవసరమైన అన్ని పరికరాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ నుంచి తన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వైద్యశాలలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమవడం తోపాటు స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు వీలు కలిగిందని ఈ సందర్భంగా యార్లగడ్డ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య,వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ పడమట రంగారావు, ఉప సర్పంచ్ పాలడుగు నాని, టిడిపి నాయకులు జాస్తి ఫణిశేఖర్, బడుగు ఝాన్సీ, నూతక్కి సునీల్, విజయ్,పరుచూరి నరేష్, రామినీడు బసవపూర్ణయ్య, దేవినేని సులోచన, కాట్రగడ్డ అరుణకుమారి, స్థానికులు మండవ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు పట్టణంలో ఇళ్ల స్థలం ఇవ్వాలి



ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర " (శుభోదయం న్యూస్) : సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గ ప్రాంతాలలో అర్హులైన పేదలకు పట్టణంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని, పట్టణంలో టిడ్కో లబ్ధిదారులకు తక్షణమే ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఎల్. నరసింహులు నాయకులు సాంబశివ, బాబ్జాన్, ముస్తాక్, జగన్మోహన్, శాంతిభాయి, రామ్మోహన్, నారాయణ,రఫీ, ఉదయ్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పట్టణంలో అర్హులైన పేదలకు రెండు సెంట్లు, రూరల్ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పట్టణంలోనీ అమీన్ నగర్, న్యూ అమీన్ నగర్, కుమ్మరవాండ్లపల్లి ప్రాంతాల్లో సచివాలయం మరియు తహసిల్దార్ కు ఇల్లు లేని పేదల వ్యక్తిగత అర్జీలు అందించామన్నారు. అర్జీలు ఇచ్చి రెండు నెలలు అవుతున్నప్పటికీ అధికారులు ఇంతవరకు కనీసం అర్జీల విచారణ కూడా చేయలేదన్నారు. అదే విధంగా కదిరి పట్టణంలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్ల కోసం దాదాపు రెండు వేల మంది పేదలు 25వేలు,50 వేలు రూపాయల చొప్పున డబ్బులు చెల్లించారన్నారు. వీరికి ఇల్లు ఇవ్వకుండానే ఇంటి మీద అప్పు ఉందంటూ బ్యాంకులు డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నాయన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడి పదకొండు నెలలు అవుతున్నప్పటికీ ఎన్నికలప్పుడు ఇచ్చిన ఇళ్ల స్థలాల హామీ నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టణ, గ్రామీణ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఆగిపోయిన టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పేదలను సమీకరించి వచ్చే నెల 5వ తేదీ పుట్టపర్తిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మహా ధర్నా చేపడతామని హెచ్చరించారు.

## పాలకొల్లు మేధో
## సంపత్తి హక్కులపై ముగిసిన జాతీయస్థాయి కార్యశాల..






ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్) : స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ అటానమస్ కళాశాల లో 26-4-2025 న ప్రపంచ మేధో సంపత్తి హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రసాయన శాస్త్ర విభాగం మరియు ఐ క్యు ఏసి-ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ విభాగాల ఆధ్వర్యంలో మేధోసంపత్తి హక్కులపై జాతీయస్థాయి కార్యశాల నిర్వహించబడింది. జ్యోతి ప్రజ్వలన అనంతరం సభా కార్యక్రమం ప్రారంభమైనది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తిరువీధుల రాజరాజేశ్వరి ప్రారంభ ఉపన్యాసంలో మేధోసంపత్తి హక్కులపై ఏర్పాటు చేసిన ఈ శిక్షణ శిబిరం పాల్గొన్న ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్స్ మరియు విద్యార్థినీ విద్యార్థులకు సంపూర్ణ అవగాహన ఇస్తుందని తెలియజేశారు. ఈ శిక్షణ శిబిరానికి రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన డాక్టర్ రాజు గుర్రపు, సైంటిస్ట్, ఐ ఐ సి టి, హైదరాబాద్ వారు మేధో సంపత్తి హక్కులతో పరిశోధనలు చేసే వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని, పూర్తి స్థాయి హక్కులు పొందిన తర్వాతనే వాటిని ప్రకటించాలని, అప్పుడు ప్రచురణలకు, ప్రయోగాలకు పూర్తిస్థాయిలో విలువ ఉంటుందన్నారు. ఆవిష్కరణలకు పరిరక్షణ, హక్కులు కలిగి ఉండాలంటే తప్పకుండా మేధో సంపత్తి హక్కులు పొందాలని, రీసెర్చ్ విద్యార్థులు అధ్యాపకులు వీటిపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. వి. యామిని మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో, అందరికీ మెరుగైన భవిష్యత్తును సృష్టించడంలో మేధో సంపత్తి హక్కులు ఎలా కీలక పాత్ర పోషిస్తున్నాయో వివరించారు. మానవ జీవితం మెరుగుపరచడంలో మేధో సంపత్తి హక్కుల చట్టం ప్రాముఖ్యత ఎంతో ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ మేధో హక్కుల చట్టం గురించి తెలుసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ టి. కృష్ణ , ఐక్యూఏసి కోఆర్డినేటర్ శ్రీ కె. భద్రాచలం, పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు డా యస్ వి రంగారావు, ఐ ఐ సి కన్వీనర్ డాక్టర్ ఎం రామకృష్ణ, మెంబెర్ డాక్టర్ వి విజయలక్ష్మి, ఏ వంశీ సుబ్బరాయన్,తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి,ఆంగ్ల విభాగాధిపతి యన్ వి డి దినకరన్ ,అర్ధశాస్త్ర విభాగాధిపతి డా సి హెచ్ ఉషారాణి,సి హెచ్ రవికుమార్ ,జి డి శ్రీనివాసరావు,కె శివకృష్ణ,బి రామలక్ష్మి,వి శిరీషా,వి రమేష్ ,దశరథ్,పి దుర్గేశ్వరి,డి మన్మధరావు,బి ఆశాజ్యోతి.పి జోత్స్నశ్రీ ,కె పార్ధసారధి తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ముంగమూరు ఆదరణ కేంద్రంలోని మహిళ సోమశిలలో ప్రత్యక్షం




బిట్రగుంట (శుభోదయం న్యూస్) : : బోగోలు మండలంమంగమూరుఆదరణ కేంద్రంనుండిపదిరోజులక్రితం కనిపించకుండాపోయినమహిళ సోమశిలపోలీస్ స్టేషన్లో ప్రత్యక్షమైంది.మహిళఆచూకీతెలుసుకోవడంలోఅప్రమత్తంగా వ్యవహరించినఅల్లిమడుగు మహిళాపోలీసుజయశ్రీవిషయాన్నిఆదరణకేంద్రం నిర్వాహకులకుతెలియపరిచింది. వివరాలలోనికివెళితేఈనెల3వ తేదీకడనూతలగ్రామంలో ఒంటరిగాతిరగాడుతున్న దూదేకులహైమావతి(38)ని గుర్తించినసచివాలయసిబ్బంది స్థానికఅంగన్వాడీకార్యకర్తలు పోలీసులసహకారంతో మంగమూరుక్రాస్ రోడ్ వద్దఆదరణకేంద్రంలోచేర్పించారు. అయితేపదిరోజులక్రితంఆమె ఆదరణకేంద్రంనుండి కనిపించకుండాపోయింది.వెంటనే విషయంతెలుసుకుని అప్రమత్తమైనమహిళాపోలీస్ జయశ్రీ సమాచారాన్నిమహిళా పోలీసులజిల్లాగ్రూపులో షేర్ చేసింది.దగదర్తిమండలంతురిమెర్ల సచివాలయమహిళాపోలీసు ఆమెనుబుచ్చిరెడ్డిపాలెంలో దింపినట్లుసమాచారంఇచ్చింది. అనంతరంఆమెసోమశిలలో తిరగాడుతుండడంతోఅక్కడి





మహిళాపోలీసుఆమెనుపోలీస్ స్టేషన్లోరక్షణకల్పించినట్లుజయశ్రీకి సమాచారంఅందించింది.వెంటనే జయశ్రీ ఆసమాచారాన్నిఆదరణ కేంద్రంనిర్వాహకులకు తెలియపరిచింది.గుర్తుతెలియని మహిళలకురక్షణకల్పించిఆదరణకేంద్రంలోచేర్పించడంతోపాటు కనిపించకుండాపోయిన నాకెందుకులేఅని వదిలివేయకుండాఆమె కదలికలనుపసిగట్టితిరిగిఆమెను ఆదరణకేంద్రానికిచేర్చడంలో కీలకపాత్రపోషించినజయశ్రీని స్థానికులుఅభినందించారు. ఆదరణకేంద్రంలోనివారిభద్రత విషయమైమండలస్థాయి అధికారులుకూడాఅప్పుడప్పుడు తనిఖీలునిర్వహించాల్సిన అవసరంఎంతయినావుంది.

## : నిజాయితీగా కెమెరాను అప్పగించిన ఆటో డ్రైవరు శ్రీను



(శుభోదయం న్యూస్)విజయవాడ: పి. మహేష్ అను వ్యక్తి హైదరాబాద్ నందు వెడ్డింగ్ ఫోటోగ్రఫీ నందు పనిచేస్తునారు, ది. 23.04.2025 వ తేదీన విజయవాడ, గ్రాండ్ హోటల్ నందు ఈవెంట్ ఉండగా, ఈవెంట్ కి వచ్చారు, ఈవెంట్ అయిన పిదప విజయవాడ గ్రాండ్ హోటల్ నుండి హైదరాబాద్ వెళ్ళుటకు "ఉబర్" ఆటో బుక్ చేసుకొని విజయవాడ బస్ స్టాండ్ కి వెళ్ళే సమయంలో ఆటో నందు తన కెమెరా మర్చిపోయినారు, అంతట ఆటో డ్రైవరు అయిన శ్రీను సదరు కెమెరా ను గుణదల పోలీస్ స్టేషన్ కి తీసుకు వచ్చి పోలీస్ వారికి అప్పగించినారు, అంతట గుణదల పోలీస్ వారు కెమెరా పోగొట్టుకున్న వ్యక్తిని పిలిపించి సదరు కెమెరా ను ఆటో డ్రైవరు సమక్షంలో అతనికి అప్పగించినారు. గుణదల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ, వాసిరెడ్డి శ్రీను నిజాయితీగా కెమెరా ను అప్పగించిన ఆటో డ్రైవరు ను అభినందించినారు.

## కాశ్మీర్ ఉగ్రదాడి హేయమైన చర్య




(శుభోదయం న్యూస్)విజయవాడ, ఏప్రిల్ 26:కాశ్మీర్లోని పహల్గాం పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడి పిరికిపందల చర్యగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు ఐ వి సుబ్బారావు అభివర్ణించారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ శనివారం విజయవాడ ప్రెస్ క్లబ్ నుండి ధర్నా చౌక్ వరకు శాంతి, సంఘీభావ ర్యాలీ జరిగింది. ర్యాలీని ఉద్దేశించి ఐ వి సుబ్బారావు ప్రసంగిస్తూ శాంతియుత పర్యాటక ప్రాంతమైన పెహల్గాం లో పాక్ ఉగ్రవాదులు బరితెగించి పర్యాటకులను కాల్చి చంపడం దురదృష్టకరమన్నారు. ఇది ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో శాంతి ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. పాకిస్తాన్ కవ్వింపు చర్యలతో నియంత్రణ రేఖ(ఎల్ఓసి) వెంబడి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఇది భారత్, పాక్ ల మధ్య యుద్ధానికి దారితీసే పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో శాంతి పరిరక్షణకు ప్రపంచ దేశాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచల జయరాజ్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం తీసుకునే చర్యలకు ఏపీయూడబ్ల్యూజే సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షుడు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వర రావు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు ఎస్కే బాబు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు యేచూరి శివ, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, జీ.రామారావు, శివరామ కృష్ణ, శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ లో ఉగ్రవాదుల
## దాడిలో మరణించిన మృతుల కు నివాళులు: యూటీఎఫ్




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): జిల్లా పరిధిలోని స్థానిక తాసిల్దార్ ఆఫీసు నందు పహల్గామ్ లో విహార యాత్రకు విచ్చేసిన పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ యు టి ఎఫ్ నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.విహార యాత్ర కోసం వచ్చిన టూరిస్ట్ లను మతపరమైన కోణం లో విభజన చేస్తూ పాశవికంగా దాడిచేసి చంపడం హేయమైన చర్య అని యూటీఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు పి.వి.ప్రసాద్ అన్నారు.ఇది మానవత్వం,నాగరికత విలువలపై దాడి మాత్రమే కాదని,దేశ సమైక్యతా,సమగ్రత లపై తీవ్ర దాడి అని ఆయన అన్నారు.దాడికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని అయన అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శులు రామకృష్ణుడు,అరవింద్,ఖాసీం మరియు నాయకులు రామనాయక్,వై.వెంకటరమణ,రామకృష్ణారెడ్డి,శ్రీనివాసరెడ్డి,శేఖర్, ఎస్వీ. రమణ,చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రవాద దాడికి నిరసనగా
## వెదుళ్ళపల్లి సెంటర్ లో కొవ్వొత్తుల శాంతి ప్రదర్శన



ఉమ్మడి గుంటూరు జిల్లా,బ్యూరో చీఫ్ ఉప్పాల మురళి,(శుభోదయం న్యూస్): టెర్రరిజం నటించాలి.ప్రపంచ శాంతి వర్ధిల్లాలి.కోట వెంకటేశ్వర రెడ్డి ఊరూరా జనవిజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం ఊరూరా జన విజ్ఞానం కార్యక్రమాల్లో భాగంగా కాశ్మీర్ పహల్గామ్ లో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా వెదుళ్ళపల్లి సెంటర్ లో కొవ్వొత్తుల శాంతి ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఊరురా జనవిజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ పహల్గామ్ లో ఇటీవల జరిగిన అమానుష టెర్రరిస్ట్ భారతదేశ ప్రభుత్వాన్ని యావత్తు భారత ప్రజల్ని ప్రపంచ దేశాలని ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.145 కోట్ల భారత ప్రజలను తీవ్ర ఆగ్రానికి గురి చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ టెర్రరిస్ట్ ముష్కరులు పొట్టన పెట్టుకున్న 28 మంది అమాయక పర్యాటకులకు ప్రభుత్వం నివాళులర్పించింది. టెర్రరిస్టు మూలమైన పాకిస్తాన్ పై ప్రకటించిన తక్షణ చర్యలు తీసుకుంటున్న ప్రపంచ దేశాలలో కూడా కట్టడంలో టెర్రరిజంకు వ్యతిరేకంగా ప్రపంచాన్ని అప్రమత్తం చేశారని కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఇప్పటికే ప్రపంచంలో యుద్ధాలు కొన్ని జరుగుతున్నాయి ఆధునిక కాలంలో యుద్ధం మానవ వినాశనం అమాయక ప్రజల ప్రాణాలు నష్టం ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వాలు దౌత్య పద్ధతుల్లో ప్రపంచ శాంతి కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగ మనోహర లోహియ,కే శివారెడ్డి దేవల్ల వెంకయ్య, గుడివాడ మల్లికార్జునరావు, ఆసోది చిన్నపరెడ్డి, చేగూడి శామ్యూల్,దరబడి సురేష్, అసోది సుబ్బారెడ్డి, షేక్ నజీర్, ఎస్కే సుభాని, తదితరులు పాల్గొన్నారు.

## శతాబ్ది ఉత్సవాలకు శ్రీకారం



ఉమ్మడి గుంటూరు జిల్లా,బ్యూరో చీఫ్ ఉప్పాల మురళి, (శుభోదయం న్యూస్): ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాపనకు బాపట్ల లోనే బీజం పడింది. విశ్వవిద్యాలయం కు ఇక్కడి టౌన్ హాల్ లోనే అంకురార్పణ జరిగింది. 1913లో ఇక్కడ జరిగిన ప్రథమాంధ్ర మహాసభలో ఆంధ్ర రాష్ట్రం తో పాటు, ఆంధ్ర విశ్వవిద్యాలయం కోసం నాయకులు డిమాండ్ చేశారు. వారి కోరిక మేరకు 13 సంవత్సరాల తర్వాత, 1926 ఏప్రిల్ 26 న ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆవిర్భవించింది. ఈ విధంగా బాపట్ల తెలుగు రాష్ట్రానికి, తెలుగు పద్యానికి,తెలుగు లిపికి, తెలుగు తల్లికి, తెలుగు విశ్వవిద్యాలయానికి పుట్టినిల్లు గ భాసిల్లుతుంది. ఇది బాపట్ల వాసులందరికీ గర్వ కారణం. ఆంధ్ర విశ్వవిద్యాలయం శనివారంతో వందవ సంవత్సరంలోకి అడుగుపెడుతుంది ఆంధ్ర విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాలకు ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో టౌన్ హాల్లో శనివారం గోడ ప్రతులను విడుదల చేసి,శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డా పిసి సాయిబాబు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ అబ్దుల్ కలాం, వసంత, నైమిశ, నాగ మల్లేశ్వరి, వెంకట లక్ష్మమ్మ, చైతన్య, ఎం. నరసింహా రావు, శ్రీనివాసరావు న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## విజయవంతంగా "ఎలక్ట్రో హ్యాక్ ఫెస్ట్ -2025




ఉమ్మడి గుంటూరు జిల్లా,బ్యూరో చీఫ్ ఉప్పాల మురళి,(శుభోదయం న్యూస్): బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు జరిగిన "ఎలక్ట్రో హ్యాక్ ఫెస్ట్ - 2025" శనివారం విజయవంతంగా ముగిసింది. ఏప్రిల్ 22 నుంచి 26 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో 120 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు విద్యుత్ వాహనాలు, స్మార్ట్ గ్రిడ్, పునరుత్పాదక శక్తి ప్రాజెక్టులు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు,

## జిల్లాలలో ఉన్న పాకిస్థానీలను నెలాఖరుకల్లా తిరిగి పంపించాలని నిర్ణయం జిల్లా కలెక్టర్ జె మురళీకృష్ణ



ఉమ్మడి గుంటూరు జిల్లా,బ్యూరో చీఫ్ ఉప్పాల మురళి,(శుభోదయం న్యూస్): పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో అన్ని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం,జిల్లాలో ఉన్న పాకిస్థానీలను ఈ నెలాఖరుకల్లా తిరిగి పంపించేయాలని నిర్ణయం.సాధారణ వీసాపై వొచ్చిన వారు 27 లోగా, వైద్య వీసా పై వొచ్చిన వారు 29 లోగా దేశం విడిచి వెళ్ళాలి..క్షేత్ర స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో లకు ఆదేశాలు జారీ,కలెక్టర్ జె వెంకట మురళి.కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్ పై అనేక ఆంక్షలు విధించిన నేపథ్యంలో భాగంగా దేశంలో ఉన్న పాకిస్థానీ లు ఏప్రియల్ నెలాఖరుకల్లా తిరిగి పంపించేయాలని నిర్ణయిం కేంద్ర ప్రభుత్వం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఒక ప్రకటనలో తెలియచేసారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలను అమలు చేయాడం లో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా పరిధిలో ఉన్న పాకిస్థానీలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.

## కృష్ణవేణి.. తెలుగింటి విరిబోణి
## - సత్రశాలలో కృష్ణవేణి విగ్రహ ప్రతిష్టాపనకు సన్నాహాలు





రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పవిత్ర కృష్ణానది సమీప చెంతనున్న ప్రముఖ శైవక్షేత్రం సత్రశాలలో కృష్ణవేణి విగ్రహం ప్రతిష్టాపనకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రతిష్టాపనకు అనువైన స్థలం పరిశీలించేందుకు గుంటూరు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ శనివారం సత్రశాల కు వచ్చారు. మహాశివరాత్రి, పుష్కరాలకు విరివిగా మల్లికార్జున దర్శనానికి ఈ క్షేత్రానికి విచ్చేసే భక్తులకు ప్రధాన ఆకర్షణగా కృష్ణవేణి విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. భక్తులను ఆకట్టుకునే సహజత్వంతో కృష్ణవేణి విగ్రహం ఉట్టిపడనుండంటతో సత్రశాల క్షేత్రం శోభాయమానంగా ప్రకాశించనుంది. క్షేత్రంలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులు కృష్ణవేణి విగ్రహం తిలకించి ఆధ్యాత్మిక పరవశం చెందనన్నారు. విగ్రహం స్థల పరిశీలనలో ఆయన వెంట జిల్లా ఎఇ జయ ప్రకాష్, మణికంఠ, ఈవో రామిరెడ్డి హాయ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దకోన లో
## శ్రీయోగా లక్ష్మీనరసింహస్వామి వారికి పల్లకి సేవ



వెంకటగిరి నియోజకవర్గంలో ఇంచార్జ్ విసీ సుబ్బరాయుడు శుభోదయం న్యూస్ డక్కిలి మండలం వేంబులూరు పెద్ద కోన లో వెలిసి ఉన్న శ్రీ యోగా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు ప్రతిశనివారం స్వామివారికి అభిషేకం పూల అలంకరణ స్వామి వారి ఉత్సవ మూర్తులు పల్లకి సేవ జరగటం ఇక్కడ విశేషం శనివారం నాడు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు ఈ ఆలయం కొండల నడుమ ప్రకృతి అందాలతో ఆలయం కనువిందు చేస్తుంది ప్రతి శనివారం ఆలయం నందు వందలాదిమందికి అన్నదానం కార్యక్రమం ఇక్కడ జరగటం విశేషం

## కలపాటి ఇంద్రజకు అభినందనలు వెల్లువ



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ – విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా, డక్కిలి మండలం చాపల పల్లి గ్రామానికి చెందిన కలపాటి మోహన్, వరమ్మ ల కుమార్తె కలపాటి ఇంద్రజ కు ఇటీవల విడుదలైన 10తరగతి పరీక్షలలో 600మార్క్ లకు గాని 594మార్క్ లు సాధించి తిరుపతి జిల్లా టాపర్ గా నిలిచిన సందర్భంగా మాదిగ ఉద్యోగ సమాఖ్య సీనియర్ నాయకుడు మరియు మహాజ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూడల పెంచలయ్య, %ఖుఖీ% సీనియర్ నాయకుడు పులకంటి రామయ్య కలపాటి ఇంద్రజను శాలవ తో ఘనంగా సత్కరించి , ఇంగ్లీష్ డిక్షనరీ బహుకరించి, స్వీట్లు పంచి పెట్టి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా దూడల పెంచలయ్య పులకంటి రామయ్య లు మాట్లాడుతూ ఇంద్రజ 2వ తరగతి నుండి చాలా హుషారుగా చురుకుగా బాగా చదివే బిడ్డ భవిష్యత్తు లో ఇదే స్ఫూర్తి కలిగి బాగా చదవగలిగి తే తప్పకుండ సివిల్ పరీక్షలలో మంచి ర్యాంక్ సాధించి కలెక్టర్ తప్పకుండ అవుతుందని ఆనందం వ్యక్తపరిచారు. ఇదే క్రమంలో ఈ అమ్మాయి 1వ తరగతి నుండి 4వ తరగతి వరకు నా దగ్గర చదివిన నా విద్యార్థిని కలపాటి ఇంద్రజ 10తరగతి లో జిల్లా టాపర్ నిలిచి తిరుపతి జిల్లా కలెక్టర్ గారి ద్వారా బహుమతి తీసుకోవడం ఒక గురువు గా నాకు ఆనంద భాష్పాలు ఆగడం లేదని పులకంటి రామయ్య ఆనందం తో హర్షం వ్యక్తపరిచారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి కార్పొరేట్ పాఠశాలల దీటుగా మార్కులు తెచ్చుకొని జిల్లా టాపర్ నిలిచిన కలపాటి ఇంద్రజ ను పలువురు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఛాపలపల్లి గ్రామ పంచాయతీ టీడీపీ ఉపసర్పంచ్ కలపాటి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జొన్నగిరి పాఠశాలకు
## సీసీ కెమెరాలు అందజేసిన పూర్వ విద్యార్థులు...




తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోనే జొన్నగిరి గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు 1982 -1987 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు శనివారం రెండు సీసీ కెమెరాలు ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేంద్ర కు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు స్వర్ణలత, పేర్లప్ప, టికే రంగన్న, నరసింహులు, నారాయణస్వామి, శ్రీరాములు, రంగస్వామి, మధు తదితరులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో భాగంగా తమ బ్యాచ్ వారు రెండు సీసీ కెమెరాలు పాఠశాలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## వైఎస్ఆర్సిపి
## గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా జి. రామచంద్రారెడ్డి..



తుగ్గలి, మండల రిపోర్టర్ మాదవ్ (శుభోదయం న్యూస్): మండల పరిధిలోనే జి. ఎర్రగుడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జి. రామచంద్ర రెడ్డి ను వైయస్సార్సీపి విభాగపు గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ శనివారం వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తనకు గ్రీవెన్స్ సెల్ వైసిపి విభాగపు రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి కి ,పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ కి, మండల వైసిపి నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని ఆయన తెలిపారు. తనకు పదవి రావడం పట్ల మరింత పార్టీపై తనకు బాధ్యత పెరిగిందని, అందువల్ల వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా కావడానికి తన వంతు పార్టీ అభివృద్ధి కోసం మరింత కష్టపడి పని చేస్తానని అన్నారు.

## ఆరోగ్యమే మనిషికి
## నిజమైన సంపద : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి




శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్): పుట్టిన బిడ్డకు తల్లిపాలే ఎంతో ఆరోగ్యకరమని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి మున్సిపాలిటీలో నీ జానకీ రామయ్యా కళ్యాణ మండపంలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషన్ పక్వాడ పోషకాహార పక్షోత్సవాల వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాల వరకు సుమారు 1000 రోజుల సంరక్షణ చేపట్టడానికి ఈ పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం 2019 నుంచి అమలు చేస్తోందని తెలిపారు . మహిళ శిశు సంక్షేమం కోసం దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల్లో టుమారో 23 లక్షల మందికిపైగా అంగన్ వాడి కార్యకర్తలు పనిచేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమం కోసం కోట్లాది




రూపాయలు నిధులు ఖర్చు చేస్తోందని తెలిపారు. గ్రామాల్లో ప్రతి గర్భిణీ మహిళ మొదటి రోజు నుంచే ఐరన్ టాబ్లెట్స్ టీకాలు, పోషక ఆహారం తప్పనిసరిగా తీసుకొని తల్లి ,బిడ్డ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. మంచి ఆరోగ్యమే మనిషికి నిజమైన సంపద అన్నారు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీ మహిళ మంచి పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. హెల్త్ ఈజ్ వెల్త్ అంటే ఆరోగ్యమే నిజమైన సంపదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పూర్వకాలంలో చిరుధాన్యాలతో మంచి ఆహారాన్ని తీసుకోవడం వల్ల మన పెద్దలు ఎంతో ఆరోగ్యకరంగా జీవితాన్ని సాగించారని పేర్కొన్నారు. నేటి కాలంలో సరైన పోషకాహారాన్ని తీసుకోకపోవడం వల్లే అనేక జబ్బులకు గురవుతున్నారని గుర్తు చేశారు. మహిళలు గర్భిణీ సమయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకొని బిడ్డ సంరక్షణ చర్యలు తీసుకోవాలని మహిళలకు సూచించారు. గర్భిణీ సమయంలో తగిన ఆరోగ్య సంరక్షణ కోసం వైద్యులను సంప్రదించి కాల్షియం ఐరన్ మాత్రలు టీకాలు పొందాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్దపీట వేశారని తెలిపారు. మహిళా శిశు సంక్షేమమే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 15 మంది గర్భిణీ మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు పోషక విలువలు అమలు చేయడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన అంగన్వాడి సెంటర్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రథమ ద్వితీయ ద్వితీయ స్థానాలు వచ్చిన మండలాలకు మెమొంటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శ్రీదేవి సిడిపిఓ గాయత్రి, సీఐ సునీత ఐసిడిఎస్ సూపర్వైజర్లు కౌశల్య సాయి భారతి పుష్పలత పిడి పద్మావతి అధ్యక్షురాలు పద్మావతి పుట్టపర్తి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు కూటమి పార్టీల నాయకులు టీడీపీ నాయకులు రామారావు , సామకోటి ఆదినారాయణ , పిసి గంగన్న, బెస్త చలపతి, మహమ్మద్ రఫీ, అంబులెన్స్ రమేష్ ఒలిపి శ్రీనివాసులు, శ్రీరామ్ రెడ్డి పుల్లప్ప, కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాతనలో ఉపాధి హామీ పనులను
## తనిఖీ చేసిన డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటరమణ....




తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): కర్నూలు జిల్లాలోనే అన్ని గ్రామాలలో వ్యవసాయ శ్రామికులు ఇతర ప్రాంతాలకు జీవనోపాధి కోసం వలసలు వెళ్లకుండా నివారించి వారికి స్థానికంగా వారి గ్రామాలలోనే ఉపాధి కల్పించేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించడం జరుగుతుందని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం రాతన, తుగ్గలి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన శ్రామికులతో మాట్లాడుతూ ఉపాధి పనులు చేసే ప్రతి శ్రామికునకు ఒక రోజుకు రూ 307 లు వేతనం వస్తుందన్నారు. అందువల్ల ఉదయాన్నే పనులకు వచ్చి ఉపాధి సిబ్బంది సూచించిన కొలతల వరకు పనులు చేసే వెళ్లాలని తెలిపారు. పనిచేసే ప్రాంతంలో మట్టిని కొంత దూరంలో వేయాలని సూచించారు. ప్రస్తుతం ఫిబ్రవరి 15 వరకు ఉపాధి హామీ శ్రామికులకు వేతనాలు చెల్లించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో లు హేమ సుందర్, వెంకటేష్, టెక్నికల్ అసిస్టెంట్లు రాజశేఖర్, రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, బాలు, సీనియర్ మేటి లు భీముడు ,దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల తీరుపై
## ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో వై.పోతలయ్య (శుభోదయం న్యూస్): ప్రజలకు త్రాగునీటి సరఫరా చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో తనకు అర్థం కావడం లేదని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయాన్ని శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేసవిలో పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో నీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని అన్నారు. మున్సిపల్ పరిధిలో 20 వార్డులు ఉంటే కనీసం ప్రజలకు అవసరమయ్యే త్రాగు నీరు కూడా అందించలేకపోవడం పుట్టపర్తి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం



కారణంగానే ప్రభుత్వానికి బాగా చెడ్డపేరు వస్తోందని మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పెద్ద కమ్మవారిపల్లి నాగుల కట్ట శిల్పారామం కాలనీ తదితర ప్రాంతాలలో త్రాగునీటి సమస్య ఉన్నట్లు ప్రజల నుంచి తనకు ఫిర్యాదులు అందాయని కనీసం మున్సిపల్ అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. మీ నిర్లక్ష్యం పై మున్సిపల్ శాఖ మంత్రి ,ఆ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజల సొమ్ముతో వేతనాలు తీసుకుంటున్నామని కనీసం ఎంతో బాధ్యతతో ప్రజల కోసం పనిచేయాల్సి ఉందని తెలిపారు. పుట్టపర్తిలో ఎక్కడా త్రాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని సూచించారు. త్రాగునీటి కోసం కొన్ని మోటర్లు ఆదనంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు.శిల్పారామం కాలనీలో కొత్త బోరు వేసి 3 మాసాలు కావస్తున్నా బోరు మోటారు, పైపులు విద్యుత్ సరఫరా ఇవ్వకపోవడంతో నిరుపయోగంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే ఫోన్ ద్వారా సమస్యను వారి దృష్టికి తీసుకువచ్చారు. త్వరగా విద్యుత్ కనెక్షన్ ఇస్తే మున్సిపల్ అధికారులు కొత్త మోటర్ ఏర్పాటుచేసి ప్రజలకు నీటిని సరఫరా చేస్తారని తెలిపారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారం అందిస్తే తక్షణం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పుట్టపర్తి ప్రధాన నగర వీధులతోపాటు కాలనీలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అలాగే పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉండకుండా పుట్టపర్తిని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాదకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్య ధోరణితోనే పుట్టపర్తి మున్సిపాలిటీ పై నిత్యం ఏదో రూపంగా ఫిర్యాదులు వస్తున్నాయని స్థానిక కూటమి పార్టీల నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఇలాగైతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను తీవ్రంగా మందలించారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ లు గంగన్న ,బెస్త చలపతి, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు ,రామారావు , సోమ కోటి ఆదినారాయణ ,అంబులెన్స్ రమేష్, కృష్ణ ప్రసాద్, శుభా చంద్ర, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట రెండవ ఎస్సై సురేష్ చేతుల మీదుగా
## మానవ సేవ యూత్ ఐకాన్ అవార్డు అందుకున్న సాంబులు




మంగపేట, మండల రిపోర్టర్ – తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలం పరిసర ప్రాంత ప్రజలకు గత ఐదు సంవత్సరాలుగా సేవలందిస్తూ తనకంటూ ప్రాముఖ్యతను సంపాదించుకున్న మానవసేవ యూత్ స్వచ్ఛంద సంస్థ, ప్రతి ఏటా ప్రజల్లో ఆతరాభిమానాలు కలిగిన, ప్రజలకు తమ వంతుగా సేవ సహాయ సహకారాలు అందిస్తున్న యువతను ప్రజలు ఎంతగా అభిమానిస్తున్నారో, ఈ సమాజంలో వారి పాత్ర ఎంతవరకు ప్రజలను ప్రేరేపిస్తుందో తెలుసుకునే విధంగా, మానవ సేవ యూత్ ఆధ్వర్యంలో 2025 యూత్ ఐకాన్ కాంటెస్ట్ ను ఆన్లైన్ ఓటింగ్ ద్వారా నిర్వహించగా అందులో 678 ఓట్లు సాధించి ప్రథమ విజేతగా మునిగేలా సాంబులు నిలిచారు, వారికి మంగపేట రెండవ ఎస్సై సురేష్ చేతుల మీదుగా మానవ సేవ యూత్ 2025 యూత్ ఐకాన్ అవార్డును అందించడం జరిగింది..ఈ కార్యక్రమంలో మల్లూరు గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు..

## మంచి నీటి సమస్యపై ప్రత్యేక అధికారి ఎంపీడీవో వినతిపత్రం





తిర్యాణి మండలం: ఏప్రిల్ 27కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా (శుభోదయం న్యూస్):ఈరోజు భారతీయ జనతా పార్టీ తిర్యాణి మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో వేసవికాలం దృష్ట్యా అనేక గ్రామాల్లో మంచి నీటి సమస్య అధికంగా ఉంది.చేతి పంపులు సరిగా పనిచేయడం లేదు.(ఆర్ డబ్ల్యూ ఎస్)స్కీం ద్వారా పంపిణీ చేసే మోటార్లు రిపేర్ చేయడానికి గ్రామపంచాయతీ లలో నిధులు లేవు .గ్రామాల్లో ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయడం లేదు.నీటి సమస్య ను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిర్యాణి మండలబీజేపి పార్టీ అధ్యక్షుడు గడలపల్లి మాజీ ఎంపీటీసీ సార రమేష్ గౌడ్ మరియ జిల్లా నాయకులు మదవి సీతారాం. పులి వెంకటేష్ మండల నాయకులు గా ఎంగి తిరుపతి, రంగు అరుణ్ కుమార్, గెడం సుభాష్, తొడసం భాస్కర్, కోటనక బారిక్ రావు,మంగ రాజేష్, తొంగల తిరుపతి, పవన్ కుమార్, ఆత్రం బీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపల్లి రాకేష్ గౌడ్ కుటుంబానికి గౌడ సంఘం నాయకులు పరామర్శ



వేమనపల్లి మండలం:ఏప్రిల్ 26 (శుభోదయం న్యూస్): దస్నాపూర్ గ్రామంలో ఇటీవల తాటి చెట్టు ప్రమాదంలో మరణించిన గీతకార్మికుడు తాళ్ళపల్లి రాకేష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు.మంచిర్యాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మంచిర్యాల మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్, గౌడ సంఘం అధ్యక్షుడు ముకేష్ గౌడ్ కోటపల్లి మండలంలో వృత్తి రీత్యా తాటి చెట్టు



ప్రమాదంలో చెట్టు పైన నుండి క్రిందపడి స్వర్గస్థులైన రాకేష్ గౌడ్ గురించి చింతించారు, వారి కుటుంబ సభ్యులైన తమ్ముడు రానాప్రతాప్, వాళ్ళ అమ్మగారితో జరిగిన సంఘటనను గూర్చి మాట్లాడి పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు, అలాగే భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్నీ విధాలుగా ఎటువంటి సహాయ సహకారాలు అయిన అందించడానికి గౌడ సంఘం, మరియు బిజెపి పార్టీ తరుపున అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కిషోర్, సురేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ మురలీధర్, వెంకటేశ్వర్ రావు, మండల అధ్యక్షుడు ఏటా మధుకర్, కొప్పుల మధునయ్య, కంపెల అజయ్, రమేష్ గౌడ్, సీపెల్లి కిషోర్, కొప్పుల చరణ్ రాజ్, చౌదరి మధునయ్య, గొండే రాజన్న, ముల్కల సత్యనారాయణ, కొంపురి రాజన్న, చిన్నవేన మల్లేష్, దస్నాపూర్ గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ బిల్లులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పోచారం



బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన 48 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ బిల్లు చెక్కుల పంపిణీ చేసిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి.బాన్సువాడ పట్టణంలోని తన నివాసం వద్ద బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన 48 మంది



లబ్ధిదారులకు రూ 37,70,935/- ( ముప్పై ఏడు లక్షల డెబ్బై వేల తొమ్మిది వందల ముప్పై అయిదు రూపాయలు ) డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ బిల్లు చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి.ఈ కార్యక్రమంలో బీర్కూర్ మండల ఎఎంసి వైస్ చైర్మన్ యమ రాములు,మాజీ ఎంపీపీ రఘు,మాజీ ఎంపీటీసీ సందీప్, యువజన నాయకులు శశికాంత్,మాజీ కో ఆప్షన్ ఆరిఫ్, నాయకులు శంకర్,గంగాధర్, మాన్నాన్ , కొరిమే రఘు,సత్య కిరణ్, ప్రజాప్రతినిధులు, నాయకులు,లబ్ధిదారులు.

## నిరుపేద విద్యార్థికి సైకిల్ అందచేస్తున్న అంకోల్ కృష్ణ.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):బీర్కూర్ గ్రామమనికి చెందిన అంకోల్ కృష్ణ శనివారం రోజు ఇదే గ్రామానికి చెందిన గోపన్ పల్లి మహేష్ 9వ తరగతి చదివే నిరుపేద విద్యార్థికి సైకిల్ అందచేశారు. సైకిల్ తో పాటు వేయి రూపాయల నగదు, పెన్నులు అందచేసి చదువుకు అవసరం ఏ సహాయం అయినా చేస్తానని హామీఇచ్చారు. మంచిగా చదువుకొని వృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ సభ్యులు మేకల విట్టల్, పెండ్యాల శ్రీకాంత్, రాచప్ప పటేల్, రాణం పల్లి పీరయ్య, మెక్క శివరాజ్, బీరప్ప తదితరులు ఉన్నారు.

## వరంగల్ సభకు భారీ ఎత్తున తరలి రావాలి.



బీర్కూరు, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):రేపు 26 న ఆదివారం జరగబోయే బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకల కు భారీ ఎత్తున ప్రజలు తరలి రావాలని ఈ కార్యక్రమం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో భారీ జనసందోహం లో ఏర్పాటు చేయడం జరిగింది అని ఈ కార్యక్రమానికి బీర్కూరు మండల పార్టీ నాయకులు కేసీఆర్ అభిమానులు పార్టీ కార్యకర్తలు తరలి రావాలని బీర్కూర్ మండల నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో మేకల రాములు, గొల్ల సాయిలు,గొల్ల రాజు,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## వరంగల్ సభను విజయవంతం చేయాలి : నర్సింలు గౌడ్



బాన్సువాడ, నియోజకవర్గం ఇంచార్జ్ - రవి (శుభోదయం న్యూస్ )ఏప్రిల్ 26: నసుల్లాబాద్ మండలం ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క మరియు బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు.. ఈనెల 27 ఆదివారం రోజున వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ 25 వరజతోత్సవ నసుల్లాబాద్ మండల గ్రామల నుండి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ నసురుల్లాబాద్ మండల తెరాస పార్టీ నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నర్సింలు గౌడ్ యండి అఫ్రోజ్ టేకుర్ల సాయిలు కురుమ గంగారం మాడ లక్ష్మణ్ శంకర్ లక్ష్మణ్ సాయిలు కీసరి అంజయ్య డి సాయిలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): ధరణితో సాధ్యం కానీ భూ సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరించుకోవచ్చుభూమి వివాదాలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం దామెర మండల కేంద్రంలో ఏఎన్ఆర్ గార్డెన్స్ నందు ప్రజాపాలన ప్రగతి బాట భూభారతి చట్టం, భూ పోర్టల్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య , అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టం-విది విధానాలు వివరించారు.రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యేలా అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు.భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే




దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు.గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాదిమంది రైతులు విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేసారని,తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు.మార్పులు చేర్పులు గతంలో అవకాశం లేదని ప్రస్తుతం చట్టంలో రెవెన్యూ అధికారులు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలు పరిష్కారం లభిస్తుందన్నారు.పొరపాట్లకు తావు లేకుండా భూ భారతి చట్టం తీసుకువచ్చాం అన్నారు.భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.

## ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తులతో ర్యాలీ



శుభోదయం న్యూస్: కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ముష్కరుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు తోడుగా మన భారత ప్రభుత్వం ఎల్లవేళలా ఉండాలని కోరుతూ ఇలాంటి దాడిని ఖండిస్తూ ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచివేయాలని కోరుతూ ఎల్లారెడ్డి ఎం ఆర్ పి ఎస్మండల కమిటీ కొవ్వొత్తులతో నిరసన తెలుపుతూ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు, రాజు , ఎల్లుబాబు , సామేలు , గంగారాం, చంటి, బాబు, దత్తు, నాగరాజు , సాయిబాబు, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో పడి వ్యక్తి మృతి



అనంతగిరి, ఏప్రిల్ 26 శుభోదయం న్యూస్: మండల పరిధిలోనివాయిల సింగారం గ్రామానికి చెందిన దేవులపల్లి రామ్మూర్తి (45) ప్రమాదవశత్తు కాలుజారి చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు ఎస్సైతెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం తమ గేదెలను వెతుక్కుంటూ వెళ్ళగా



ప్రమాదవశాత్తు కాలుజారి వాయిలసింగారం గ్రామ ఊర చెరువులో పడిపోగా ఈతరానందున నీట మునిగి చనిపోయినట్లు తెలిపారు మృతుని యొక్క భార్య దేవులపల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఓరుగల్లు మహా సభను విజయవంతం చేద్దాం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్



కోదాడ, ఏప్రిల్ 26 శుభోదయం న్యూస్ : రాష్ట్రంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అండగా నిలిచింది ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్నా నాయకుడు కేసీఆర్ అని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీ జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ లు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని గడపగడపకు వెళ్లి బొట్టుపెట్టి బిఆర్ఎస్ సభకు హాజరుకావాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.రేవంత్ సర్కార్ లోపాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నమన్నారు.అసెంబ్లీ ఎన్నికల తరువాత పార్టీ కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపడంలో ముందు వరుసలో ఉంటుందని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నట్లుగా భావిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించి ఆ లక్ష్యాన్ని సాకారం చేసి నిన్న అధికార పార్టీగా రాష్ట్రాన్ని పదేండ్ల పాటు సుభిక్షంగా సుఖ సంతోషాలకు ఆలవాలంగా నిలబెట్టి నేడు ప్రతిపక్ష పార్టీగా 16 నెలలుగా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వ దుర్మార్గాన్ని అడుగడుగునా చీల్చి చెండాడుతూ తెలంగాణ ప్రాంత ప్రయోజనాలే ఆశగా శ్వాసగా కేసీఆర్ నాయకత్వాన రజతోత్సవం జరుపుకొంటున్న వేళ చరిత్రాత్మకమైన భారీ బహిరంగసభకు భారీగా తరలిరావాలని అన్నారు.చరిత్రలో అనేక సందర్భాల్లో తెలంగాణకు ద్రోహం తలపెట్టిన ఇప్పటికీ తలపెడుతూనే ఉన్న కాంగ్రెస్ పార్టీ ద్రోహాన్ని ప్రజా సమూహంగా నిలదీద్దాం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పైడిమర్రి సత్యబాబు, ఏలూరి వెంకటేశ్వరరావు, అరె లింగారెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు నయుం, కౌన్సిలర్లు అల్వాల వెంకట్, మేదర లలిత, చింతల నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, పట్టణ నాయకులు కర్ల సుందర్ బాబు, సుంకర అభి నాయుడు, సంగిశెట్టి గోపాల్, ఉపేందర్ గౌడ్, తాజ్, ఉపేందర్ యాదవ్, తుపాకుల భాస్కర్, బొజ్జ గోపి, కాసాని మల్లయ్య గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## : ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ భారత్ సమ్మిట్ లో పాల్గొన్న.... వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి




తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 దేశాలకు పైబడిన ప్రభుత్వ అధినేతలు, ఎంపీలు, జాతీయ పార్టీల నాయకులు, కార్పొరేట్ దిగ్గజాలతో ప్రపంచవ్యాప్తంగా ప్రతినిధులతో వివిధ అంశాలపై రెండు రోజులపాటు చర్చించి తెలంగాణను ప్రపంచానికి రోల్ మోడల్ గా చూపడానికి, కాంగ్రెస్ మూల సిద్ధాంతాలు అయినా అహింసా సత్యం న్యాయం ప్రజాస్వామ్యం వంటి అంశాల చర్చపై భారత్ సమిట్ ను హైదరాబాద్ లోని నోవోటల్ లో నిర్వహించారు.సమ్మిట్ లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను టిపిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారితో కలిసి ప్రారంభించి సమ్మిట్ కి విచ్చేసిన విదేశీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు.

శుభోదయం

సంపాదకీయం

# ఐక్యత వర్తమాన అవసరం

## (విశ్లేషణ)

ప్రపంచమంతా ఒక రకమైన అనిశ్చితిలో రోజులు వెళ్లదీస్తున్న వర్తమానంలో మరో మారణకాండకు పథకం పన్ని, అమలుచేసి కశ్మీర్ సమస్యను మళ్లీ తెరపైకి తేవాలనుకున్న పాకిస్తాన్‌కు మన దేశం నుంచి గట్టి హెచ్చరికే వెళ్లింది. సింధూ నదీజలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపేయటంతో సహా తీసుకున్న చర్యలు సహజంగానే పాకిస్తాన్‌ను ఇరకాటంలో పడేశాయి. అటారీ సరిహద్దు మూత, దౌత్యసంబంధాలకు పరిమితుల విధింపు, పాకిస్తాన్ పౌరులకు భారత్‌లో ప్రవేశం నిషేధం వంటి నిర్ణయాలు దీనికి అదనం. నిజానికి సింధూ నదీజలాల ఒప్పందం నిలిపివేతను పాకిస్తాన్ ఊహించలేదు. ఎందుకంటే ఇరు దేశాల మధ్యా యుద్ధం వచ్చిన సందర్భాల్లో... ముంబైపై ఉగ్రదాడి జరిగినప్పుడు లేదా పుల్వామాలో మన జవాన్లను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నప్పుడు కూడా మన దేశం ఆ ఒప్పందం నిలిపివేత గురించి మాట్లాడలేదు. సింధూ నదీజలాలపై పాకిస్తాన్ సాగురంగం **80** శాతం వరకూ ఆధారపడి వుంటుంది. పైగా ప్రపంచంలో తీవ్రమైన నీటికొరతను ఎదుర్కొనే దేశాల్లో పాకిస్తాన్ ఒకటి. సింధు, జీలమ్, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నదులకు సంబంధించిన సమస్త సమాచారమూ కూడా ఈ ఒప్పందంలో ఇమిడివున్న వేళ మన దేశ నిర్ణయం పాకిస్తాన్‌కు శరాఘాతమే అవుతుంది. భారత్ చర్యలకు ప్రతిగా పాకిస్తాన్ సైతం చర్యలు తీసుకున్నా అది పరువు కాపాడుకోవటానికి చేసే ప్రయత్నం మాత్రమే. ఎలా చూసినా పాకిస్తాన్ ఒక రకంగా ఒంటరి బతుకు బతుకుతోంది. అమెరికాకు అఫ్గాన్ పెను సమస్యగా కనబడినంత కాలమూ అది పాకిస్తాన్ సాయం తీసుకోక తప్పేది కాదు. అందుకోసం పాక్ తరఫున మాట్లాడటం, అది ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదన్న ఆరోపణలొస్తున్నా అమాయ కత్వం నటించటం అప్పట్లో అమెరికాకు అలవాటు. ఉగ్రవాదులకు అండదండలందిస్తున్నట్టు ఆధారాలున్నా ఏనాడూ పాక్‌కు ఆర్థిక సాయం ఆగకుండా చూసిన ఘనత అమెరికాది. **2021**లో అఫ్గాన్ నుంచి బతుకుజీవుడా అనుకుంటూ నిష్క్రమించాక అమెరికాకు పాకిస్తాన్‌పై మునుపటి ప్రేమ, వాత్సల్యాలు తగ్గుముఖం పట్టాయి. పర్యవసానంగా అప్పు దొరక్క పాక్ ఇబ్బంది పడుతోంది. గల్ఫ్ దేశాలు కూడా గతంలో మాదిరి కాసుల వర్షం కురిపించటం లేదు. చైనా సరేసరి. అదెంతో ఆర్భాటంగా తీసుకొచ్చిన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బీఆర్ఐ) పాకిస్తాన్‌లో నత్తనడ కన సాగటం, నిర్మాణ పనులకు ఎదురవుతున్న ఆటంకాలు చైనాకు ఆగ్రహం కలిగిస్తున్నాయి. గత కొన్నే ళ్లుగా కశ్మీర్ విషయంలో పాక్‌ను సమర్థించటం మొదలెట్టిన తుర్కియే హఠాత్తుగా గత ఏడాది స్వరం మార్చింది. గల్ఫ్ దేశాలు సైతం పాకిస్తాన్ తీరు మారనంత కాలమూ తాము మద్దతు నీయటం కష్టమేనని భావిస్తున్నాయి. ఆర్థికంగా, రాజకీయంగా ఇలా ఏకాకిగా మారుతున్న సమ యంలో పహల్గామ్‌లో బరితెగించి ఉన్మాదులను ప్రోత్సహించటం వల్ల మరింతగా నష్టపోతానని పాకిస్తాన్ గ్రహించలేకపోయింది. అంతర్జాతీయంగా ఏర్పడిన ఉద్రిక్తతలు చివరకు యుద్ధానికి దారి తీయొచ్చని చాలామంది జోస్యం చెబుతుండగా నిజంగా ఆ పరిస్థితే వస్తే భౌగోళికంగా తమ అవసరాల కోసమైనా అమెరికా, చైనాలు తన కోసం అస్త్రులు చాస్తాయన్న అభిప్రాయం పాకిస్తాన్‌కు ఏదోమూల వున్నట్టు కనబడుతోంది. అందుకే పహల్గామ్ దుస్సాహసానికి పూనుకుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పహల్గామ్‌కు ప్రతీకారం ఉండి తీరుతుందని ప్రకటిస్తున్నారు. **2016**లో ఉరిలో ఉగ్రవాదుల మారణకాండ తర్వాత, **2019**లో పుల్వామాలో జవాన్లపై ఉగ్రదాడి అనంతరం మన దళాలు పాకిస్తాన్‌లోని ఉగ్రశిబిరాలపై సర్జికల్ దాడులను నిర్వహించాయి. అందు వల్ల వచ్చిన లాభనష్టాలేమిటన్న మాట అలావుంచి ఉగ్రదాడులు తగ్గివుండొచ్చుగానీ ఆగింది లేదు. పౌరుల్లో ఆత్మస్థైర్యం నింపటానికి ప్రతి చర్యలు అవసరమే. అవి కొనసాగవలసిందే. కానీ అక్కడితో అంతా అయిందనుకోవటంలోనే వుంది సమస్యంతా! ఒకప్పుడు కశ్మీర్‌లో అధికార గణాంకాల ప్రకారం **7,000** మంది ఉగ్రవాదులుండేవారు. కానీ వారి సంఖ్య ప్రస్తుతం **76** మాత్రమేనని గత నెలలో విడుదలైన గణాంకాలు చెబుతున్నాయి. అందులో **59** మంది బయటివారు కాగా, కేవలం **17** మంది మాత్రమే స్థానికులు. ఉగ్రదాడుల్లో మృతుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది. కశ్మీర్‌ను గత **35** యేళ్లుగా ఉగ్రవాద భూతం పట్టిపీడిస్తోంది. తొలినాళ్లలో ఏడాదికి ఇంచుమించు వేయిమంది బలయ్యేవారు. **2001** సంవత్సరంలో ఉగ్రవాదులు ఏకంగా **4,011** మందిని పొట్టన బెట్టుకున్నారు. కానీ నిరుడు ఆ సంఖ్య **127**.కొందరు ప్రతీకారేచ్ఛను ప్రదర్శిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఒక చర్య తీసుకునే ముందు ఎన్నో బేరీజు వేసుకోవాల్సి వుంటుంది. అది యుద్ధంగా మారిన పక్షంలో... మనవైపు గట్టిగా నిలబడే వారెవరు, వ్యూహాత్మకంగా ఎదురయ్యే సమస్యలేమిటి, దళాల సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యాల్లో మన స్థానం ఏమిటి అనేవి చూసుకోవాలి. ఇదే అదనుగా కొన్ని రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థులపై దాడులు, బెదిరింపులు మొదలయ్యాయి. మొన్నటికి మొన్న పహల్గామ్‌లో కశ్మీరీ పౌరులు ప్రాణాలకు తెగించి అనేకమందిని కాపాడిన వైనం ఇలాంటి వారికి తెలిసి వుండక పోవచ్చు. ఉగ్రవాద బెడద తగ్గటంలో స్థానికులు అందిస్తున్న సహకారమేమిటో వారికి అర్థంకాకపోయి వుండొచ్చు. మన పౌరుల్ని మనమే మతం పేరుతోనో, ప్రాంతం పేరుతోనో దూరం చేసుకుంటే ఉగ్రవాదుల అభిమతం నెరవేర్చినట్టే అవుతుంది. నిజానికి వారు కోరుకునేది ఈ విద్వేషాన్నే! ఒకపక్క ఉగ్రవాదం అంతానికి దేశమంతా ఒక్కటై నిలబడాలని ప్రధాని పిలుపునిస్తుంటే తద్భిన్నంగా ప్రవర్తించటం విజ్ఞత అనిపించుకోదు.

# పాక్ ప్రజల మనసులో ఏముంది? ఉగ్రదాడిపై వారి స్పందనేంటి?



: పర్వతాల మధ్య నిద్రలేని రాత్రిలా.. నిశ్శబ్దంగా ఉన్న పహల్గాం ఒక్కసారిగా అరుపులతో నిండిపోయింది. వణుకు పుట్టించిన పేలుడు తర్వాత అక్కడి గాలి కూడా భయంకరంగా మారింది.పచ్చటి లోయలో విరబూయాల్సిన పచ్చదనం కాస్త నెత్తుటి తడిలో తడిసి ముద్దయింది. దీనికి కారకులు ఎవరు ? అసలు ఎందుకు ఇదంతా చేశారు? ఇంతవరకు ప్రశాంతంగా ఉన్న ఆ ప్రాంతం ఒక్కసారిగా అగ్నిగోళంగా ఎందుకు మారింది?ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఈ దాడిలో 26 మంది చనిపోవడం దేశాన్ని ఒక్కసారిగా షాక్‌లోకి నెట్టింది. ఈ ఘటనలో మరణించినవారిలో ఎక్కువమంది పర్యాటకులు. దీనిని ఆర్టికల్ 370 రద్దయ్యాక జరిగిన అతి పెద్ద దాడిగా చెబుతున్నారు. అందుకే ఇది ఒక సాధారణ ఉగ్రదాడి కాదు అన్న భావన ప్రజల్లో మొదలైపోయింది. దీని వెనకదాగి ఉన్న కుట్రల జాడలు ఎక్కడికి తీసుకెళ్తాయో అన్న ఉత్కంఠ ఒక ప్రశ్నగా మిగిలింది. ప్రధాని మోదీ సౌదీ అరేబియాలో పర్యటనలో ఉండగా, ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. దేశం అంతా ఒక్కసారిగా ప్రశ్నించడం మొదలెట్టింది. దాడి వెనుక ఉన్నవాళ్లు ఎవరు? భారత్ వారికి టార్గెట్‌గా ఎందుకు మారింది? ఇది నిజంగా ఉగ్రవాదుల ప్లాన్‌నా, లేక రాజకీయంగా మలిచిన ఓ స్క్రిప్టా?

పహల్గామ్ దాడి తరువాత పాకిస్తాన్ నుంచి వచ్చిన స్పందనలు ఆసక్తికరంగా మారాయి. అక్కడ కొన్ని రాజకీయ నాయకులు దాడిని ఖండించినట్టే మాట్లాడారు. కానీ, వెంటనే ఈ దాడికి భారత్ కారణం అని నిందించడాన్ని తప్పుబట్టారు. పాకిస్తాన్ పాలకవర్గం నుంచి వచ్చిన ఈ రకమైన రెస్పాన్స్ వెనుక, చుక్కలు కనిపిస్తున్నాయి. ఒక్కో మనిషి ఒక్కోలా మాట్లాడడం చూస్తుంటే, పాకిస్తాన్‌లో ఎవరికి ఏం స్పష్టంగా తెలుసో? అన్నదే సందేహంగా ఉంది.


అమెరికాలో పాకిస్తాన్‌కు ఒకప్పుడు రాయబారిగా ఉన్న వ్యక్తి ఈ దాడిని గాజా ఘటనకు సమానంగా వర్ణించాడు. ఇది అంతే తీవ్రత కలిగిన సంఘటన అని అన్నాడు. కానీ ఇక్కడ అసలు ప్రశ్న ఏమిటంటే – ఈ దాడికి పాల్పడింది ఎవరు? ఖచ్చితమైన ఆధారాలున్నాయా? లేక ఎప్పటిలాగే బలమైన రాజకీయ రియాక్షన్లతో, ప్రజల మనసులను ప్రభావితం చేయడమే వారి అసలైన అజెండానా? పాకిస్తాన్ మీడియా మాత్రం గతంలోలాగే భారత్ పైనే బరువు మోపుతుంది. అక్కడి టీవీ యాంకర్లు భారత్... పాకిస్తాన్‌ను టార్గెట్ చేసే చర్యలను తప్పుబడుతున్నారు. కానీ అదే సమయంలో అక్కడి కొంతమంది జర్నలిస్టులు, మేధావులు మాత్రం పాకిస్తాన్ నేతలు చేస్తున్న రెచ్చగొట్టే ప్రసంగాలే ఇలాంటి పరిస్థితులకు దారితీస్తున్నాయని అంటున్నారు.

ఇక పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ మునీర్ ప్రసంగం, అతను మాట్లాడిన విధానం చుట్టుపక్కల దేశాలకు మాత్రమే కాదు, తన దేశంలోని మైనారిటీలకు కూడా ముప్పుగా మారేలా ఉంది. హిందువులు, ముస్లింలు వేరు వేరు అంటూ, పాకిస్తాన్‌కు కశ్మీర్ అవసరం ఏంటి అన్నట్టు మాట్లాడడం దేశంలోని హిందువులకు ఆందోళన కలిగించేలా ఉంది. మత ఆధారంగా ఉన్న ఈ విభజనలో నిజంగా పాకిస్తాన్ ఏమేం కోల్పోతుందో వాళ్లకు తెలుస్తుందా అన్న ప్రశ్న కూడా మిగిలింది.

ఇది కేవలం రెండు దేశాల మధ్య జరుగుతున్న మాటల యుద్ధం కాదు. ఇది ప్రజల భద్రత, దేశ భవిష్యత్తును ప్రభావితం చేసే ప్రమాదకరమైన పరిస్థితి. పహల్గాంలో మృత్యువు ముసుగులో ప్రారంభమైన ఈ దాడి ఇప్పుడు అంతర్జాతీయంగా రాజకీయ వాతావరణాన్ని గందరగోళంగా మార్చేసింది. ఆ ముసుగులో అసలు కథ ఇంకా బయటపడ లేదు. పహల్గాంలో రక్తపాతం తర్వాత ప్రారంభమైన రాజకీయ ప్రకంపనలు ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపై మారుమోగుతున్నాయి. భారత్ లోపల ప్రజల ఆగ్రహం ఉప్పొంగుతోంది. దేశం మొత్తం ఉగ్రవాదానికి, దాని వెనకనున్న నేరస్తులకు తగిన శిక్ష ఇవ్వాలనే డిమాండ్‌తో మరిగిపోతోంది. ఈ దాడి వెనుక ఉన్నట్లు అనుమానిస్తున్న సంస్థ 'కశ్మీర్ రెసిస్టెన్స్ ఫోర్స్' దాదాపు రెండు సంవత్సరాలుగా కశ్మీర్ లో చెలరేగుతున్న చిన్న స్థాయి దాడులకు బాధ్యత తీసుకుంటూ వస్తోంది. ఈ సంస్థ తాలూకు రూట్స్, ఫండింగ్, శిక్షణ – ఇవన్నీ పాకిస్తాన్ ఆధీనంలోని పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతాల నుంచి జరుగుతున్నాయన్న ఆరోపణలు లేకపోలేదు.

# పాకిస్థాన్‌కు చుక్కలే.. రంగంలోకి రాఫెల్-యం యుద్ధ విమానాలు!





భారతదేశ రక్షణ రంగం మరో కీలక ముందడుగు వేస్తోంది. భారత నౌకాదళం కోసం అధునాతన రాఫెల్–యం యుద్ధ విమానాలను కొనుగోలు చేయడానికి ఫ్రాన్స్‌తో భారీ ఒప్పందం కుదుర్చుకోనుంది. దీని విలువ సుమారు 63,000 కోట్ల రూపాయలు. ఇరు దేశాల రక్షణ మంత్రులు సోమవారం ఆన్‌లైన్ ద్వారా ఈ ఒప్పందంపై సంతకాలు చేయనున్నారు. ఈ ప్రక్రియను భారత రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, ఫ్రాన్స్ రాయబారి థియరీ మాథూ పర్యవేక్షించనున్నారు. ఇది భారత నౌకాదళ శక్తిని పెంచడంలో ఒక ముఖ్యమైన ఘట్టం కానుంది. ఈ ప్రతిష్టాత్మక డీల్‌కు ఇప్పటికే కేంద్ర భద్రతపై కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. మొత్తం 26 రాఫెల్–యం విమానాల్లో 22 సింగిల్–సీటర్ జెట్‌లు. ఇవి విమాన వాహక నౌకల నుండి సులభంగా ఎగరగల, దిగగల సామర్థ్యం కలిగి ఉంటాయి. మిగిలిన నాలుగు రెండు సీట్ల శిక్షణా విమానాలు. ఈ శిక్షణా విమానాలు వాహక నౌకల నుండి టేకాఫ్ కాలేవు, కానీ శిక్షణకు అత్యంత ఉపయోగపడతాయి.

ప్రస్తుత అవసరం ఏమిటి?

భారత నౌకాదళం ప్రస్తుతం ఉపయోగిస్తున్న పాతబడిన మిగ్–29కే యుద్ధ విమానాల స్థానంలో ఈ కొత్త రాఫెల్–యం జెట్లను ప్రవేశపెట్టనుంది. రాబోయే కొన్నేళ్లలో మిగ్–29కే విమానాలు సర్వీస్ నుండి విరమించనున్నాయి. ఈ కొత్త రాఫెల్–యం విమానాలు భారతదేశంలోని రెండు విమాన వాహక నౌకలైన INS విక్రమాదిత్య , పూర్తిగా స్వదేశంలో తయారైన INS విక్రాంత్ నుండి పనిచేయనున్నాయి. దీనివల్ల భారత నావికాదళం సముద్రంలో తన పట్టును మరింత బలోపేతం చేసుకోగలుగుతుంది.

ఎందుకు రాఫెల్? ఈ కొనుగోలు కోసం అమెరికాకు చెందిన సూపర్ హార్నెట్ జెట్‌లు, ఫ్రాన్స్‌కు చెందిన రాఫెల్–యం జెట్‌ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అయితే, భారత వాయుసేన ఇప్పటికే రాఫెల్ యుద్ధ విమానాలను ఉపయోగిస్తుండటం వల్ల, శిక్షణ, విడి భాగాల లభ్యత , నిర్వహణ సులభతరం అవుతుందనే కారణంతో భారత నౌకాదళం రాఫెల్–యం ను ఎంపిక చేసుకుంది. ఇది రక్షణ వ్యవస్థలో సమన్వయాన్ని పెంచుతుంది.

భారత్–పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రాముఖ్యత:

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన కిరాతక ఉగ్రదాడి యావత్ భారతదేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ అమానవీయ చర్యపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తమవుతున్నాయి. ఉగ్రవాదులకు కొమ్ముకొస్తున్న పాక్‌తో భారత్ తన సంబంధాన్ని పూర్తిగా రద్దు చేసుకుంది. సిందూ నది నుంచి చుక్క నీరు వదిలేది లేదని గతంలో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేస్తూ కట్టడి చేసింది. ఇండియాలో ఉన్న పాక్ పౌరులు వెంటనే దేశం వీడాలని ఆదేశించింది. భారత్‌పై కుట్రపన్నుతున్న ఉగ్రవాదులు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మట్టుపెడతామని ప్రధాని మోదీ హెచ్చరించారు. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. సరిహద్దుల వద్ద సైన్యాన్ని మోహరించారు. ఉగ్రవాదుల ఏరివేతకు పూనుకున్నారు. అటు గతంలో, 2019 బాలాకోట్ దాడుల తర్వాత, భారత వాయుసేన తన సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఫ్రాన్స్ నుండి 36 రాఫెల్ యుద్ధ విమానాలను అత్యవసరంగా కొనుగోలు చేసింది. ప్రస్తుతం ఈ విమానాలు పాకిస్థాన్, చైనాల సరిహద్దుల సమీపంలోని కీలక వాయు స్థావరాలలో మోహరించి ఉన్నాయి. ఇది శత్రు దేశాలకు భారత్ యొక్క సన్నద్ధతను తెలియజేస్తుంది. పాక్ కవ్వింపు చర్యలను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొడుతోంది.

రక్షణ వ్యవస్థ మరింత పటిష్టం

ఈ నేపథ్యంలో, నౌకాదళానికి కూడా రాఫెల్–యం జెట్లను సమకూర్చుకోవడం భారత్ యొక్క మొత్తం రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తుంది. ప్రస్తుతం ప్రాంతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, ముఖ్యంగా పాకిస్థాన్‌తో ఉన్న సరిహద్దు సమస్యలు, హిందూ మహాసముద్రంలో పెరుగుతున్న సవాళ్ల నేపథ్యంలో, వాయుసేనతో పాటు నౌకాదళం కూడా అత్యాధునిక, సమన్వయం కలిగిన యుద్ధ సామర్థ్యాన్ని కలిగి ఉండటం అత్యంత అవసరం. రాఫెల్ కు చెందిన విమానాలను వాయుసేన, నౌకాదళం రెండూ ఉపయోగించడం వల్ల యుద్ధ సమయాల్లో సమన్వయం మెరుగుపడుతుంది. ఇది శత్రువులకు ఒక బలమైన సందేశాన్ని పంపుతుంది – భారత్ తన సముద్ర, గగనతల సరిహద్దులను రక్షించుకోవడానికి పూర్తి సన్నద్ధంగా ఉంది అని.. పాకిస్థాన్ వైపు నుంచి వచ్చే ఏ విధమైన సవాలనైనా దీటుగా ఎదుర్కోవడానికి, తన వ్యూహాత్మక ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఈ డీల్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ రాఫెల్–యం యుద్ధ విమానాల డెలివరీ 2028–29 నాటికి ప్రారంభమై 2031–32 నాటికి పూర్తి కావచ్చు. ఈ డీల్ భారత నౌకాదళ ఆధునికీకరణలో ఒక ముఖ్యమైన మైలురాయి. అత్యాధునిక రాఫెల్–యం జెట్ల రాకతో సముద్ర మార్గాల భద్రత మరింత బలోపేతం అవుతుంది. ఇది భారత్ యొక్క రక్షణ సంసిద్ధతను పెంచడమే కాకుండా, హిందూ మహాసముద్ర ప్రాంతంలో, విస్తృత భౌగోళిక రాజకీయ పరిస్థితులలో దాని వ్యూహాత్మక స్థానాన్ని మరింత దృఢపరుస్తుంది. సమకాలీన భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో, ముఖ్యంగా సరిహద్దులలో ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో, ఇటువంటి అత్యాధునిక ఆయుధ వ్యవస్థలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి.

# సింధు , సిమ్లా ఒప్పందాలకు బ్రేక్..! ఆ కీలక పరిణామాలు తప్పవా ?





జమ్మూకశ్మీర్ లో పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ 1960 నాటి సింధు నదీ జలాల ఒప్పందం అమలును నిలిపేసింది. అలాగే పాకిస్తాన్ 1972 నాటి సిమ్లా ఒప్పందం అమలును నిలిపేసింది. ఈ రెండు ఒప్పందాల నిలిపివేత వల్ల ఇరుదేశాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయి. ఇవి కచ్చితంగా ఇరు దేశాలపై ప్రభావం చూపబోతున్నాయి. అలాగే భారత్–పాక్ ఇద్దరూ వీటిపై న్యాయపోరాటానికి సిద్దమవుతున్నాయి. 1960లో భారత్–పాకిస్తాన్ మధ్య కుదిరిన సింధు నదీ జలాల ఒప్పందం ప్రకారం దీని ఉపనదుల నీటిని ఇరుదేశాలూ పంచుకుంటున్నాయి. ఈ ఒప్పందాన్ని ఏకపక్షంగా నిలిపివేయడం కుదరదని అంతర్జాతీయ చట్టాలు చెబుతున్నాయి. ఇరుదేశాల మధ్య ఉమ్మడి అంగీకారం, ఒప్పందం ద్వారా మాత్రమే సింధు జలాల ఒప్పందాన్ని మార్చే, లేదా రద్దు చేసే అవకాశాలు ఉన్నాయి. సింధు నదీ ఒప్పందం నిలిపివేతకు భారత్ చూపించిన కారణాల్లో – 1960 నుండి పరిస్థితులలో వచ్చిన మార్పులు, భారతదేశంలో జనాభా మార్పులు, స్వచ్ఛమైన ఇంధన అభివృద్ధి కోసం అత్యవసరం, పాకిస్తాన్ సరిహద్దు ఉగ్రవాదం వంటివి ఉన్నాయి. అలాగే ఈ ఒప్పందాన్ని ఇరుపక్షాలు విశ్వాసంతో గౌరవించాలని అప్పట్లో నిర్ణయించారు. దీన్ని పాకిస్తాన్ ఉల్లంఘించినట్లు భారత్ వాదిస్తోంది. అంతర్జాతీయ చట్టాల ప్రకారం చూస్తే ఇలా దేశాల మధ్య కుదిరే ఒప్పందాలను నిలిపివేయడం వియన్నా ఒప్పందం ప్రకారం చెల్లదు. కేవలం పరిస్థితులలో ప్రాథమిక మార్పు వంటి నిర్దిష్ట సందర్భాలలో మాత్రమే ఒప్పందాల రద్దు లేదా సస్పెన్షన్‌ను ఇది అనుమతిస్తుంది.అయితే వీటిని సాధారణ పరిస్థితుల్లో అంతర్జాతీయ కోర్టు అనుమతించదు. అలాగే సింధు నదీ జలాల ఒప్పందంలో సమస్యలు తలెత్తితే వాటి పరిష్కారం కోసం శాశ్వత సింధు నదీ జలాల కమిషన్, ప్రపంచ బ్యాంక్ నియమించిన తటస్థ నిపుణుడు, శాశ్వత వివాద పరిష్కార కోర్టు ద్వారా మాత్రమే వీలవుతుంది. 2016లో పాకిస్తాన్ ఇలా నేరుగా వివాద పరిష్కార కోర్టును ఆశ్రయించింది. భారత్ మాత్రం తమ దేశంలో విచారణ జరుగుతున్నందున ఈ విచారణకు హాజరు కాలేదు. ఇప్పుడు పాకిస్తాన్ మరోసారి సింధు జలాల కోర్టును ఆశ్రయించినా భారత్ ఇదే వైఖరి కొనసాగించబోతోంది. మరోవైపు 1972లో కుదిరిన సిమ్లా ఒప్పందం ఇరుదేశాల మధ్య శాంతియుత ద్వైపాక్షిక సంబంధాలను ప్రోత్సహిస్తుంది. అలాగే భారత్–పాకిస్తాన్ మధ్య నియంత్రణ రేఖ(ఎల్‌ఓసీ)ని పొరుగుదేశం గుర్తిస్తోంది. ఇప్పుడు సిమ్లా ఒప్పందాన్ని పాకిస్తాన్ నిలిపేయడంతో ఎల్‌ఓసీని గుర్తిస్తూ గతంలో తీసుకున్న నిర్ణయం అమలు కాదు. వాస్తవానికి సరిహద్దు తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ సిమ్లా ఒప్పందాన్ని పాకిస్తాన్ ఉల్లంఘిస్తూనే ఉంది. 1999లో జరిగిన కార్గిల్ తిరుగుబాటే దీనికి నిదర్శనం. భారత్ కశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు చేయడం కూడా ఈ ఒప్పందం ఉల్లంఘనే అని పాకిస్తాన్ ఆరోపిస్తోంది. అటు భారత్ తీసుకున్న సింధు జలాల ఒప్పందం నిలిపిపేత నిర్ణయం, పాకిస్తాన్ తీసుకున్న సిమ్లా ఒప్పందం నిలిపివేత నిర్ణయాలు ఆచరణలో ఏ విధంగా ఉంటాయన్న ఉత్కంఠ నెలకొంది. ఇందులో సింధు జలాల ఒప్పందం నిలివేతతో పాకిస్తాన్ కు తక్షణం ఈ నీరు అందకుండా ఆపడం సాధ్యం కాదని తేలిపోయింది. అయితే దౌత్య ఉద్రిక్తతలకు మాత్రం కారణమవుతోంది. అలాగే సిమ్లా ఒప్పందం నిలిపివేతతో పాకిస్తాన్ ఎల్‌ఓసీ గుర్తింపును తిరస్కరిస్తున్నట్లు అవుతోంది. వాస్తవానికి పాకిస్తాన్ సరిహద్దు తీవ్రవాదంతో దాన్ని ఎప్పుడో ఉల్లంఘించింది.

## పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పురోగతిపై మంత్రి సమీక్ష




కాకినాడ : కాకినాడ జిల్లాలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, ఆర్ అండ్ బి రోడ్ల పురోగతిపై రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోర్టుల సందర్శన నేపథ్యంలో జిల్లాకు విచ్చేసిన మంత్రిని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రాహుల్ మీనా మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పోర్టులు భూసేకరణ, నిర్మాణంలో తలెత్తుతున్న సమస్యలపై ఆ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి చర్చించారు. జిల్లాలో ఆర్ అండ్ బి రోడ్ల పురోగతి, వాటి స్థితిగతులు, భూసేకరణ వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఆర్ అండ్ బి శాఖ, పోర్టుల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం తొండంగి మండలం పెరుమల్లాపురం కాకినాడ గేట్వే పోటు లిమిటెడ్ పనులను మరిటైన్ బోర్డు సీఈఓ ప్రవీణ్ ఆదిత్య, పోర్ట్ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పర్యటించారు.

## భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు



ఇస్లామాబాద్: భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ పాక్ ప్రధాని షెహబాబ్ షరీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంది. భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు అంటూ కామెంట్స్ చేశారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌పై భారత్ పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. పాకిస్తాన్ పౌరులు భారత్‌ను విడిచి వెళ్లిపోవాలని, నదుల విషయంలో కూడా నీటిని వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. ఈ పరిణామాలపై పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్తాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాక్ ప్రధాని షరీఫ్ మాట్లాడుతూ..'మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశం కరెక్ట్ కాదు. భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం' అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు. చివరగా.. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ చెప్పుకొచ్చారు. పహల్గాం దాడి పై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు.ం

## ట్రంప్ యూటర్న్.. అమెరికాలో విదేశీ విద్యార్థులకు గుడ్‌న్యూస్




వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. కోర్టు ఆదేశాల మేరకు విదేశీ విద్యార్థుల బహిష్కరణపై ట్రంప్ వెనక్కి తగ్గారు. తమ వీసాలు రద్దు చేయడంతో విదేశీ విద్యార్థులు అక్కడి న్యాయస్థానాలను ఆశ్రయించారు. దీంతో, విద్యార్థులకు అనుకూలంగా తీర్పులు రావడంతో ట్రంప్ యూటర్న్ తీసుకున్నారు. వివరాల ప్రకారం.. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి బహిష్కరణ ముప్పు ఎదుర్కొంటున్న వందల మంది విద్యార్థులకు ఊరట లభించింది. అయితే, అమెరికాలో విదేశీ విద్యార్థులపై ట్రంప్ బహిష్కరణ వేటు వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వివిధ కారణాలతో 187 కాలేజీలకు చెందిన 1200 మందికి పైగా విదేశీ విద్యార్థుల వీసా లేదా వారి చట్టబద్ధ హోదాలను ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసింది. ఈ నేపథ్యంలో తమ వీసాల రద్దుపై విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. అనంతరం.. కాలిఫోర్నియా, బోస్టన్ కోర్టుల్లో విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన ఆయా న్యాయస్థానాలు.. విద్యార్థుల వీసా రద్దును ఆపాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ట్రంప్ యంత్రాంగం చర్యలను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ క్రమంలోనే ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్.. ఆయా విద్యార్థుల చట్టబద్ధ హోదాను తాత్కాలికంగా పునరుద్ధరించింది. ఈమేరకు అమెరికా ప్రభుత్వానికి చెందిన ఓ న్యాయవాది తాజాగా వెల్లడించారు. దీంతో ఆయా విద్యార్థులకు చట్టబద్ధ హోదా లభిస్తుందన్నారు. ఇదిలా ఉండగా.. విదేశీ విద్యార్థులపై బహిష్కరణ వేటు కారణంగా డిపోర్టేషన్, నిర్బంధం ముప్పు పొంచి ఉండటంతో ఆ విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. వీరిలో కొంతమంది ఇప్పటికే అమెరికాను వీడగా.. కొందరు రహస్య ప్రదేశాల్లో తల దాచుకున్నారు. తాజాగా కోర్టు వ్యాఖ్యలతో ట్రంప్ సర్కారు వెనక్కి తగ్గింది. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆస్తుల వేలం



అమరావతి : ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ నుంచి రూ.310 కోట్ల రుణం తీసుకుని తిరిగి చెల్లించడంలో విఫలమైన వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆస్తుల వేలం ప్రక్రియ శనివారం ప్రారంభమైంది. రేణుక, ఆమె భర్త నీలకంఠం కలిసి 2018లో 15 ఏళ్ల కాలానికిగాను రూ. 310 కోట్ల రుణం తీసుకున్నారు. ఈ రుణాన్ని బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్ లిమిటెడ్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ కార్యకలాపాలకు వినియోగించారు. ఐదేళ్ల క్రితం వరకు క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లించారు. మొత్తం రూ.40 కోట్ల వరకు తిరిగి చెల్లించారు. అయితే, ఆ తర్వాతి నుంచి చెల్లింపులు నిలిపివేశారు. అసలు, వడ్డీ కలిపి ఇంకా దాదాపు రూ.340 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. అయితే, వడ్డీ భారం ఎక్కువగా ఉండటంతో కొన్ని ఆస్తులు విక్రయించి రుణం రీ షెడ్యూల్ చేయాలని వారు కోరారు. అయితే, ఈ ప్రతిపాదన నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో హెచ్ఎఫ్ఎల్ దీనిని అంగీకరించలేదు. రుణం తీసుకున్న మొత్తానికి నెలసరి వాయిదా రూ.3.4 కోట్ల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ఈ మొత్తం భారంగా మారడంతో ముందుగా తక్కువ మొత్తం తీసుకుని, చెల్లింపు మొత్తాన్ని క్రమేణా పెంచాలని ప్రతిపాదించారు. దీనికి కూడా హెచ్ఎఫ్ఎల్ తిరస్కరించింది. ఈ నేపథ్యంలో వాయిదాల చెల్లింపు నిలిచిపోవడంతో ఎన్‌సీఎల్‌టీని హెచ్ఎఫ్ఎల్ ఆశ్రయించింది. ప్రస్తుతం ఈ కేసు పెండింగ్‌లో ఉంది. రుణ నిబంధనలకు అనుగుణంగా ఉన్న హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని 5 వేల గజాల ఆస్తిని రూ.145 కోట్లకు వేలం వేయగా ఎవరూ ముందుకు రాలేదు. మాదాపూర్‌లోని 7,205 చదరపు గజాల్లో ఉన్న బుట్టా కన్వెన్షన్ వేలానికి కూడా స్పందన రాలేదు. దీంతో అధికారులు మళ్లీ వేలానికి ప్రయత్నిస్తున్నారు.

## అంతర్జాతీయ ప్రయాణం .. మరింత భారం

### గగనతలంపై పాక్ నిషేధ ఫలితం
### విమానయాన సంస్థలపై అదనపు భారం
### అదనపు వ్యయం, ప్రయాణ సమయంతో ప్రయాణికులకు ఇబ్బందులు
### విదేశాలకు ప్రయాణ చార్జీలు 8 నుంచి 12 శాతం పెరిగే అవకాశం



పహల్గాం ఉగ్రవాద దాడి అనంతరం దాయాదీ దేశం పాకిస్తాన్‌పై భారత్ కఠిన ఆంక్షలు విధించింది. పాకిస్తాన్ సైతం అదే రీతిలో స్పందిస్తూ తమ గగనతలాన్ని భారతదేశ విమానాలు ఉపయోగించుకోకుండా నిషేధించింది. ఇండియా విమానాలు తమ గగనతలం గుండా ప్రయాణించేందుకు అనుమతి లేదని తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో విమానయాన సంస్థలపై అదనంగా ఆర్థిక భారం పడుతోందని, అతిమంగా ప్రయాణికులే భరించాల్సి వస్తుందని అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా ఉత్తర భారతదేశం నుంచి పాక్ గగనతలం గుండా ప శ్చిమ దేశాలకు ప్రయాణించాల్సిన విమానాలు ఇక చుట్టూ తిరిగి వెళ్లక తప్పదు. దీనివల్ల విమాన చార్జీలు 8 నుంచి 12 శాతం పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. యూరప్, ఉత్తర అమెరికా, మధ్య ప్రాచ్య దేశాలకు వెళ్లేవారు అదనపు భారం భరించాల్సి ఉంటుంది. కొన్ని ముఖ్యమైన అంతర్జాతీయ రూట్లలో విమాన ప్రయాణాలు తీవ్రంగా ప్రభావితం కానున్నాయి. ఇండియాలో రిజిస్టర్ అయిన అన్ని విమానాలతోపాటు భారతీయుల యాజమాన్యంలో ఉన్న విమానాలు పాక్ గగనతలం గుండా ప్రయాణించేందుకు అనుమతి లేదు.

### ఇక సుదూర ప్రయాణాలే

పాక్ ఆంక్షల ప్రభావం ఇప్పటికే మొదలైందని ఎయిర్ ఇండియా, ఇండిగో వంటి సంస్థలు నిర్ధారించాయి. తమ అంతర్జాతీయ విమానాలను మరో మార్గం గుండా మళ్లించామని తెలిపాయి. తమ ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పాక్ ఆంక్షల విషయంలో తాము చేయగలిగేది ఏమీ లేదని నిస్సహాయత వ్యక్తంచేశాయి. ఇండియా నుంచి యూరప్, అమెరికా, మిడిల్ ఈస్ట్ దేశాలకు వెళ్లాల్సిన విమానాలు అరేబియా సముద్రం మీదుగా ప్రయాణిస్తున్నాయి. దీనివల్ల రెండు నుంచి రెండున్నర గంటల అదనపు సమయం పడుతోందని ఓ పైలట్ చెప్పారు. ఢిల్లీ, అమృత్‌సర్, జైపూర్, లక్నో, వారణాసి తదితర నగరాల నుంచి ప్రయాణించేవారు అదనపు సమయం వెచ్చించడంతోపాటు అదనపు వ్యయం భరించాల్సి వస్తోంది. ఇండియా విమానాలకు పాకిస్తాన్ ఎయిర్‌స్పేస్ అత్యంత కీలకం. చాలావరకు విమానాలు ఇక్కడి నుంచే రాకపోకలు సాగిస్తుంటాయి. ఇన్నాళ్లూ ఎటువంటి ఇబ్బందుల లేకుండా ప్రయాణాలు సాగిపోయాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఏ విమానానికి ఎంత సమయం అదనంగా అవసరమన్న దానిపై త్వరలో పూర్తి స్పష్టత వస్తుందని సీనియర్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ ఒకరు తెలిపారు.

### కనెక్టింగ్ విమానాలు అందుకోవడం కష్టం

రాబోయే రోజుల్లో అంతర్జాతీయ విమాన ప్రయాణాలు మరింత ఖరీదు కాబోతున్నాయి. విమానాలు ఎక్కువ దూరం ప్రయాణిస్తే ఇంధనంతోపాటు నిర్వహణ ఖర్చులు కూడా పెరుగుతాయి. అదే స్థాయిలో టికెట్ చార్జీలు పెరగడం తథ్యం. విమానయాన సంస్థలు తమపై పడే అదనపు వ్యయాన్ని ప్రయాణికులకే బదిలీ చేస్తాయి. మరో ఇబ్బంది ఏమిటంటే.. ప్రయాణానికి అదనపు సమయం పట్టడం వల్ల ఇతర దేశాల్లో కనెక్టింగ్ విమానాలు అందుకోవడం కష్టం కావొచ్చు. అందుకే ప్రయాణ ప్రణాళికను రీషెడ్యూల్ చేసుకోవాలి. విదేశాల నుంచి వచ్చేవారు కూడా ఆలస్యంగా స్వదేశానికి చేరుకుంటారు. లాంగ్ జర్నీ వల్ల విమానాల్లో ఇంధనం లోడ్ పెరుగుతుంది. ఎక్కువ ఇంధనాన్ని నింపుకోవాలి. ప్రయాణ సమయానికి అనుగుణంగా భద్రతాపరమైన ప్రమాణాలు కూడా పాటించాలి. పేలోడ్‌ను తగ్గించుకోవాలి. అంటే తక్కువ మంది ప్రయాణికులు, తక్కువ లగేజీతో ప్రయాణించాలి. దీనివల్ల విమానాల్లో సీట్లు లభించడం కష్టమవుతుంది. ఓవర్‌బుకింగ్ వంటి పరిణామాలు ఎదురవుతాయి. ముందస్తు ప్రణాళిక ఉంటే తప్ప అంతర్జాతీయ విమానాల్లో అప్పటికప్పుడు సీట్లు దొరకవు. భారత విమానాలకు తమ గగనతలాన్ని పాక్ మూసివేయడం ఇదే మొదటిసారి కాదు. 2019 ఫిబ్రవరిలోనూ ఇలాంటి పరిస్థితి తలెత్తింది. భారత సైన్యం చేపట్టిన బాలాకోట్ వైమానిక దాడుల నేపథ్యంలో తమ గగనతలం గుండా భారత విమానాలు ప్రయాణించకుండా నిషేధించింది. ఈ నిషేధం కొన్ని నెలలపాటు కొనసాగింది. ఇప్పట్లో భారత ప్రయాణికులకు ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి.

### ఇప్పుడు చేయాల్సిందేమిటి?


పాక్ ఆంక్షల కారణంగా విమానయాన చార్జీలు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది కాబట్టి సాధ్యమైనంత త్వరగా టికెట్లు బుక్ చేసుకోవాలి.విమానాల విషయంలో అప్‌డేట్స్ కోసం సంబంధిత ఎయిర్‌లైన్స్ వెబ్‌సైట్ లేదా యాప్‌ను తరచూ చెక్ చేసుకోవాలి. అంతర్జాతీయ ప్రయాణాలకు అదనపు సమయం కేటాయించేందుకు సిద్ధపడాలి. తదనుగుణంగా పక్కా ప్లానింగ్ ఉండాలి.ఎయిర్‌లైన్స్ సంస్థలు ప్రయాణికుల లగేజీపై పరిమితి విధించే అవకాశం కనిపిస్తోంది. కనుక తక్కువ లగేజీతోనే ప్రయాణించాలి.

## కార్పొరేట్ సంస్థలకు కళ్లెం




ప్రభుత్వాల హవా తగ్గి కార్పొరేట్లు, గుప్పెడుమంది వ్యక్తులు రాజ్యాన్ని శాసించే స్థితి ప్రపంచమంతటా వచ్చి చాన్నాళ్లవుతోంది. ఇలాంటి స్థితిలో డిజిటల్ మార్కెటింగ్ చట్టం (డీఎంఏ) ఉల్లంఘనలకు పాల్పడినందుకు అమెరికన్ బడా టెక్ సంస్థలు యాపిల్, మెటా (ఫేస్‌బుక్)లకు భారీయెత్తున జరిమానా విధించి యూరోపియన్ యూనియన్ (ఈయూ) కొంత సాహసాన్ని ప్రదర్శించిందనే చెప్పాలి. యాపిల్ సంస్థకు 57 కోట్ల డాలర్లు (రూ. 4,868 కోట్లుపైగా), మెటా సంస్థకు దాదాపు 23 కోట్ల డాలర్లు (రూ. 1,965 కోట్లు) ఈయూ పెనాల్టీ విధించింది. వచ్చే జూన్ చివరికల్లా యాపిల్ ఈయూ నిబంధనలకు భిన్నంగావున్న తన యాప్ స్టోర్ నిబంధనల్లో సవరణలు చేయకపోతే రోజువారీ జరిమానాలు మొదలవుతాయి. మెటా సంస్థ నిరుడు ఈయూ నోటీసు అందుకున్నాక దారికొచ్చి యాప్ స్టోర్‌లో మార్పులు తెచ్చింది. అందువల్ల పాత తప్పులకు మాత్రమే జరిమానా పడింది. ఈయూ తమపై కక్షసాధింపు ధోరణిలో వ్యవహరిస్తున్నదని ఆ రెండు సంస్థలూ ఆరోపిస్తున్నాయి. నిజానికి ఈ రెండు సంస్థలకు విధించిన జరిమానాలూ చాలా తక్కువన్న అభిప్రాయం యూరప్ ప్రజల్లోవుంది. మ్యూజిక్ స్ట్రీమింగ్‌లో నిబంధనల ఉల్లంఘన జరిగిందంటూ నిరుడు యాపిల్ సంస్థకు 205 కోట్ల డాలర్ల (రూ. 17,500 కోట్లపైమాటే), మెటా సంస్థకు 90 కోట్ల డాలర్ల (రూ. 7,685 కోట్లకుపైగా) జరిమానాలు విధిస్తున్నట్టు ఈయూ ప్రకటించింది. ఏడాదిగా ఆ సంస్థల వివరణను పరిశీలించే పేరిట తాత్సారం చేసి చివరకు తుది తీర్పు ప్రకటించింది. ఆ సంస్థలు మాత్రం ఇది కూడా అన్యాయమేనన్నట్టు భూమ్యాకాశాలు ఏకం చేస్తున్నాయి. వర్తమాన పరిస్థితుల్లో ఈయూ ఈ స్థాయి జరిమానాలు విధించటం ఒకరకంగా సాహసమనే చెప్పాలి. ఎందుకంటే అమెరికా అధ్యక్ష పీఠాన్ని ట్రంప్ అధిష్ఠించాక లెక్కలు మారిపోయాయి. సర్వరోగ నివారిణిగా ఆయన అధిక సుంకాల మోతమోగిస్తానంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రత్యేకించి అమెరికన్ టెక్ కంపెనీల జోలికి ఎవరొచ్చినా తాట తీస్తామంటున్నారు. మొన్న ఫిబ్రవరిలో ప్యారిస్‌లో జరిగిన కృత్రిమ మేధ సదస్సు సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఈయూపై బాహాటంగానే అక్కసు వెళ్లగక్కారు. ఏఐ ప్రగతిని అడ్డుకునేలా యూరప్ వ్యవహ రిస్తున్నదని, అమెరికా బడా సంస్థలను అతిగా నియంత్రించే పోకడలు మానుకోవాలని హెచ్చరించారు. ఆయన ప్రత్యేకించి డీఎంఏ, డిజిటల్ సర్వీసెస్ చట్టం (డీఎస్ఏ)లను ప్రస్తావించారు కూడా. జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్ (జీడీపీఆర్) సైతం తమకు సమ్మతం కాదని తెలిపారు. యూరప్ దేశాల్లో నిబంధనలు తమ వ్యాపార విస్తరణకూ, లాభార్జనకూ ఆటంకం కలిగిస్తున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులందుతున్నట్టు వాన్స్ వివరించారు. ఈ పోకడల్ని సహించబోమన్నారు. ఇదంతా గుర్తుంచుకుంటే ఈయూ తాజా నిర్ణయంలోని ఆంతర్యమేమిటో బోధపడుతుంది. కాకి పిల్ల కాకికి ముద్దన్నట్టు ఏటా కోట్లాది డాలర్లు పన్నుల రూపంలో చెల్లిస్తున్న తమ బడా సంస్థలంటే అమెరికాకు అభిమానంవుండొచ్చు. కానీ ఆ సంస్థలు రకరకాల నిబంధనల పేరిట సాధారణ వినియోగదారుల్ని పీల్చి పిప్పి చేస్తున్నా, దివాలా తీయిస్తున్నా వేరే దేశాల వారెవరూ మాట్లాడకూడదని ట్రంప్, వాన్స్ భావించటం తెంపరితనం తప్ప మరోటి కాదు. యాపిల్ యాప్ స్టోర్‌లో లభించే మ్యూజిక్ యాప్ తదితరాలపై అధికంగా వసూలు చేస్తున్నారని భావించే వినియోగదారులు నేరుగా తమ వద్ద కొనుగోలు చేయొచ్చని చెప్పే డెవలపర్ల సందేశం కనబడకుండా, ఆ యాప్‌కు నేరుగా తీసుకెళ్లే లింక్‌లు పనిచేయకుండా యాపిల్ నిరోధిస్తున్నది. ఇక మెటా అయితే తన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో లభ్యమయ్యే యాప్‌లు కావాలంటే వినియోగదారుల వ్యక్తిగత డేటా ఉపయోగించుకోవటానికి అనుమతించాలని షరతు విధిస్తోంది. అంగీకరించనివారికి ఆ యాప్‌లలో వాణిజ్య ప్రకటనలు కనబడేలా చేస్తోంది. అవి వద్దనుకుంటే నెలవారీ ఫీజు చెల్లించాలని డిమాండ్ చేస్తోంది. సాంకేతికతలు ఎంతగానో విస్తరించిన ఈ తరుణంలో బడా కార్పొరేట్ సంస్థలు వాటిపై ఆధారపడకతప్పని స్థితి జనాలకు కల్పించి చెల్లిస్తారా... చస్తారా అన్నట్టు పీక్కుతింటున్నాయి. ఈ స్థితిలో కీలెరిగి వాతపెట్టిన చందాన డీఎంఏ రంగప్రవేశం చేసింది. టెక్ కంపెనీలు ఉల్లంఘనలకు పాల్పడితే ఆ సంస్థల ప్రపంచ టర్నోవర్‌లో 10 శాతం, పదే పదే ఆ తప్పులు చేస్తూ పోతే ప్రపంచ టర్నోవర్‌లో 20 శాతం మేర జరిమానాలు విధించాలని చట్టం నిర్దేశిస్తోంది. కార్పొరేట్ సంస్థలకు వాతలుపెట్టి అనవసరంగా ట్రంప్ ఆగ్రహాన్ని చవిచూడటమెందుకని ఈయూ జంకుతున్న వైనం తాజా నిర్ణయంలో స్పష్టంగా కనబడుతోంది. వాటిపై చర్య తీసుకుంటున్నామన్న అభిప్రాయం యూరప్ ప్రజల్లో కలగాలి... అదే సమయంలో ట్రంప్ చేత చీవాట్లు తినకుండా, ఆయనగారిని మరీ నొప్పించకుండా గండాన్ని గట్టెక్కాలి అని ఈయూ భావిస్తోంది. అయితే మనకన్నా ఈయూ ఎంతో నయం. గుత్తాధిపత్య వ్యాపార ధోరణులను అరికట్టడానికున్న కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కఠినంగా ఉండలేకపోతున్నది. గూగుల్ సంస్థ పోకడలను అరికట్టడంలో ఎంతో కొంత విజయం సాధించినా అది చాలినంతగా లేదు. వినియోగదారులూ, స్థానిక పరిశ్రమలూ నిలువుదోపిడీకి గురికాకుండా... టెక్ సంస్థలైనా, మరే ఇతర సంస్థలైనా ఇష్టారాజ్యంగా వ్యవహరించకుండా ప్రభుత్వాలు పనిచేయాలి. అందుకు కావలసిన చట్టాలు తీసుకురావాలి. అనారోగ్యకర వ్యాపార పోకడలపై కఠినచర్యలుండాలి. బడా కార్పొరేట్ సంస్థలు తమ లాభాలను అపారంగా పెంచుకోవటం, అవి ప్రభుత్వాల్ని శాసించే స్థితికి ఎదగటం ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగిస్తుంది. అందుకే ఈయూ చర్యల్ని స్వాగతించాలి.

## నిప్పుల కొలిమి



భానుడి ఉగ్రరూపంతో రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. అగ్నిగుండమవుతున్నది. ఉష్ణోగ్రతలు 45.5 డిగ్రీలు దాటాయి. మనుషుల మాడు పగిలేంత తీవ్రత కనిపిస్తున్నది. ఒకవైపు సూర్యుడి ప్రతాపం, మరోవైపు అకాలవర్షాలతో వింత వాతావరణం నెలకొంది. ఎండలు సాధారణ జనాన్ని భయపెడుతున్నాయి. ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తున్నాయి. గత రెండునెలల్లో వడదెబ్బతో దాదాపు 23 మంది చనిపోగా, గత బుధవారం ఏడుగురు, గురువారం నలుగురు మృతి చెందడం గమనార్హం. ఫిబ్రవరి నుంచే భానుడు భగభగ లాడుతున్నాడు. సాధారణం కన్నా ఎండవేడి విపరీతంగా పెరిగింది. 2022లో ఉష్ణోగ్రత 32 డిగ్రీలు ఉండగా, 2024 వచ్చేసరికి 45 డిగ్రీలకు పెరిగింది. ఈఏడాది అది కూడా 0.5డిగ్రీలు పెరిగి 45.5 డిగ్రీలకు చేరింది. దీనికి పర్యావరణంలో నిత్యం చోటు చేసుకుంటున్న విపరీతధోరణులే కారణం. ఫసిఫిక్ మహాసముద్రంలో 'లా నినా'తో నీటి ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటుచేసు కుంటున్నాయి. 'ఎల్ నినో'కు ఇది భిన్నం. లా నినా ప్రక్రియలో జాప్యం మూలంగా వచ్చే జూన్‌లో వర్షాలు సైతం ఆలస్యమయ్యే అవకాశాలు లేకపోలేదని వాతావరణ శాఖ అంచనా. లా నినా సమయంలో కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రత పెరుగుతుంది. కొన్ని ప్రాంతాల్లో తగ్గుతుంది. సాధారణంగా తక్కువ వర్షపాతం ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా తగ్గవచ్చు. ఇది పంటలపై ప్రభావం చూపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని శాస్త్రవేత్తల అభిప్రాయం.ఈ పరిస్థితుల నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించే దిశగా చర్యలు తీసుకోవడంలో ఆయా సర్కారీ శాఖలు అప్రమత్తంగా ఉన్నట్టుగా కనిపించడం లేదు. ఎండల సమస్య రాష్ట్రానిదేగాక, దేశంతోపాటు ప్రపంచానిది కూడా. అసలు ఎండలకు కారణమేంటో విస్తృత అధ్యయనం అవసరం. మూలాలను వెతికిపట్టుకోవాలి. ఇష్టారాజ్యంగా అడవుల నరికవేత, అభివృద్ధి పేర కుంటలు, చెరువుల పూడ్చివేత, కొండల తొల్చివేత పర్యావరణానికి ముప్పును తెస్తున్నాయి. ఈ పరిస్థితి మానవాళి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరికివేత, వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నేవీ రాడార్ కేంద్రం కోసం వేలాది చెట్లను అడ్డంగా తొలగిస్తున్న వైనం తెలిసిందే. ప్రకృతికి ఆలవాలం, దేశానికి వన్నె అయిన హిమాలయాల్లోనూ రోడ్లు, ఇతర సౌకర్యాల కోసం చెట్లను నిర్ధాక్షిణ్యంగా పడేస్తున్నారు. ఇష్టా రీతిన వ్యవహరిస్తు న్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఏడాదికోసారి మొక్కలు నాటడంతోనే సరి పోదు. పచ్చదనం పెంచే కార్యక్రమాలు విరివిగా జరగాలి. నిరంతర ప్రాధాన్యత, పర్యవేక్షణ ఉండా లి.ప్రభుత్వాలు అప్రమ త్తంగా ఉండి, పట్టించుకుంటేనే ప్రకృతి కరుణిస్తుంది. బీభత్సాలు జరగవు. తద్వారా జీవవైవిధ్యానికి ప్రమాదముండదు. కాగా ఎండల నేపథ్యంలో రుతుపవనాలు, వాతావరణ పరిస్థితులను గమనిస్తూ వానాకాలం పంటలను ఎంచుకోవాలని వ్యవసాయ శాఖ రైతులకు సలహా ఇస్తున్నది. ఎండాకాలంలో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగింది. కాగా ప్రజల అవసరాలను నెరవేర్చడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మిన్నకుంటున్నాయి. గత రెండేండ్లతో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో మరింత ఎక్కువగా వేడి నమోదయ్యే పరిస్థితులు ఉన్నాయనేది వాతావరణ శాఖ అవగాహన.ఇక భానుడి ప్రతాపానికి 'ఆమ్మో ఎండలు' అంటూ సాధారణ జనం ఇండ్ల నుంచి బయట కొచ్చేందుకు జంకుతున్నారు. నెత్తిమీద గొడుగు పెట్టుకుని, టోపీలు ధరించి అవసరమైతేనే రోడ్డుమీదకొస్తున్నారు. ఉదయం ఎనిమిది గంటలకే ఎండలు మోతమోగిస్తున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నిప్పులకుంపటవుతున్నది. పట్టపగలే రోడ్లు నిర్మానుష్యమ వుతున్నాయి. జాగ్రత్తలు పాటించాలంటూ వాతావరణ శాఖ తరచూ హెచ్చరిస్తున్నది. ఇదిలా ఉంటే, అకాలవర్షాలతో వరి, మొక్కజొన్న, మామిడి, మిర్చి తదితర పంటలు సుమారు లక్ష ఎకరాల్లో నష్టం జరిగింది. వడగండ్ల వాన, ఈదురుగాలులతో పంటలు దెబ్బతినడం, విద్యుత్ తీగలు తెగిపడటం జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా రూ.1100 కోట్ల మేర పంటనష్టం జరిగినట్టు సర్కారీ నివేదికలే చెబుతున్నాయి. పరిహారంగా రైతులకు ఆహార ధాన్యపు పంటలకు ఎకరాకు రూ. 20 వేలు, వాణిజ్య పంటలకు రూ.40 వేలివ్వాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కాగా ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు స్పందన లేదు. తాగునీటి వసతుల్లేక వన్యప్రాణులు, మూగ జీవాల పరిస్థితి దారుణంగా మారింది. ఎండలు, ఉక్కపోతతో జనం ఉక్కిరి బిక్కిరవుతున్నారు. తీవ్రమైన ఎండలవేడితో ఉపాధి హామీతోపాటు సాధారణ రోజూ కూలీలు, ఉద్యోగులు, వీధి వ్యాపారులు, పంచాయతీ, మున్సిపల్, నిర్మాణరంగ, కరెంటు తీగలమీద పనిచేసే కార్మికులతోపాటు ఇతరులూ తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. అందుకే పర్యావరణ పరిరక్షణే ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యం కావాలి.

